

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 14 ఆగష్టు 2024 11 పేజీలు




# గురుకులాల్లో వసతులు కల్పిస్తాం...

సూర్య మెట్‌పల్లి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పిస్తాం
- విద్యార్థుల వసతులతో పాటు వారి రక్షణకు పటిష్ట చర్యలు
- పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన భట్టి 2లో..





నవంబర్ నెలాఖరులోగా

# సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలను అందించండి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయాలను (ఐడీవోసీ) నిర్మాణ పనులను నవంబర్ చివరి కల్లా పూర్తి చేసి అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలను (ఐడీవోసీ) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టర్ మొదలుకొని మిగిలిన శాఖలన్నీ ఒకే దగ్గర ఉండేలా అధునాతన సౌకర్యాలు, (మిగతా 2లో)



గురుకుల పాఠశాలలో

# ఏసీబీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

- డి.ఎస్.పి ఉదయ రెడ్డి ఆధ్వర్యంలో రికార్డుల పరిశీలన
- తనిఖీల్లో పాల్గొన్న ఫుడ్ సేఫ్టీ లీగల్ మెట్రాలజీ అధికారులు
- విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలపై ప్రత్యేక నజర్

సూర్య రాజన్న సిరిసిల్ల



సిరిసిల్ల పట్టణం పెద్దూరులోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మంగళవారం ఉదయం ఏడు గంటలకే పాఠశాలకు చేరుకున్న అధికారులు డిఎస్పి ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. పాఠశాలలో ఉంటున్న విద్యార్థుల వివరాలతో పాటు వారికి అందిస్తున్న సౌకర్యాలపై పలు రికార్డులు పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న ఫుడ్ సేఫ్టీ,లీగల్ మెట్రాలజీ అధికారులు ఆహార పదార్థాల నాణ్యతతో పాటు విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు తనిఖీలు కొనసాగాయి. 2లో..

# కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

సూర్య మల్యాల



2లో..

రాజారాంపల్లి కేంద్రంగా 8లో..

# పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా ?

- సేకరించిన బియ్యంతో రీ సైక్లింగ్ దందా ?
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు ?

సూర్య ఎండపల్లి







సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



వాసు జేరిపోతుల

కొత్తపల్లి, కరీంనగర్

సెల్ నం. 8523809777

# గురుకులాల్లో వసతులు కల్పిస్తాం..

**సూర్య మెట్‌పల్లి:-**
విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం తో పాటు వారి రక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సందర్శించారు. ఇటీవల పాముకాటుతో మరణించిన విద్యార్థి పేరెంట్స్ తో పాటు అస్వస్థతకు, మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులను భట్టి విక్రమార్క పరామర్శించారు. ఏడుస్తున్న తల్లిదండ్రులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మృతి చెందిన విద్యార్థుల కు శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబాలకు వారి రెసిడెన్స్ పరిధిలో వారి రెసిడెన్స్ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇతర విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న వసతులు ఇతరత్రా మౌలిక సదుపాయాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇకపై ప్రతి గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో యాంటీ స్నేక్ వెనం, యాంటీ రేబిస్ టీకాలతో పాటు పారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. ఎన్ఆర్ఆజీఎస్ ద్వారా ప్రతి పాఠశాలను స్వచ్ఛంగా ఉంచడంతోపాటు పాఠశాల ఆవరణలో పండ్ల మొక్కల పెంపకానికి చర్యలు చేపడతామన్నారు. ప్రతి ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్ వారి పరిధిలో ఉన్న రెసిడెన్షియల్



పాఠశాలలో నెలకు ఒక్కసారైనా భోజనం చేయాలని సూచించారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మృతి అత్యంత బాధాకరమని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులకు భరోసా కల్పించారు.

### పదేండ్లలో గురుకులాలు బాగుపడలే...

**- మంత్రి పొన్నం ప్రభాకర్. రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడ్డ ప్రభుత్వం లో గురుకులాలు బాగుపడతాయని అనుకున్నాం కానీ పదేండ్లలో కొత్త గురుకులాలు ప్రారంభం తప్ప అభివృద్ధి జరగలేదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురుకుల పాఠశాల పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ. గురుకుల పాఠశాల సమాచారం తెలియగానే డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఈ స్కూల్ కి వెళ్ళాలని మా అందరినీ తీసుకొని వచ్చారని.. ఖమ్మం లో పర్యటన ఉన్నప్పటికీ ఇక్కడికి వచ్చామని అన్నారు. మేమంతా కూడా ఇటువంటి స్కూల్ లోనే చదువుకొని వచ్చాం అన్నారు స్కూల్ లను ప్రక్షాళన చేస్తున్నామని గురుకులాలలో మెస్ చార్జీలు పెంచడం ,భవనాలు నిర్మించడం ,డైనింగ్ హాల్ ,బెడ్స్ ,ఫర్నిచర్ లాంటివి స్కూల్ లలో ఏర్పాటు చేయడానికి డిప్యూటీ సిఎం సమావేశాలు ఏర్పాటు చేశారని విద్య శాఖ ,సంక్షేమానికి నిధులు కేటాయించడం జరిగిందని కానీ ఆలస్యం అయ్యింది అన్నారు. గురుకులాల్లో చదువుకున్న వారు ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఉద్యోగాలు చేస్తున్నవారు ఉన్నారని గురుకులంలో సీటు సాధించడం సాధ్యం కాదని దానికి ట్యాలెంట్ ఉండాలన్నారు.అలాంటి గురుకులాలు తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్రం లో బాగు పడతాయని బావించం, గురుకులాలు ప్రారంభించుకున్నం కానీ పక్క భవనాలు నిర్మించలేదు. మెస్ చార్జీలు కూడా క్లియర్ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తుందని తెలిపారు. పెద్ధపూర్ గురుకులంలో జరిగిన సంఘటన విచారకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త చర్యలు చేపడుతామని.గురుకులాలు అబ్జర్వ్ చేయడానికి ఆహార నాణ్యత ,హాస్పిటల్ ఆపద వచ్చినప్పుడు చూసుకోవడానికి ఒక కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు, టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో పాటు ఇతర అధికారులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఏసీబీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

***(మొదటి పేజి తరువాయి)***

**- రాండమైజేషన్ పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు**

ఇటీవల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులతోపాటు పాము కాటుకి విద్యార్థి బలైన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న సంఘటనలపై చర్యలకు ఉపక్రమించింది. ఈ కోవలోనే రాండమైజేషన్ పద్ధతిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. గురుకుల పాఠశాలల స్థితిగతులపై సమగ్ర నివేదిక అందజేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. పేద వెనుకబడిన తరగతుల విద్యార్థులు విద్యనభ్యసించే గురుకుల పాఠశాలలో చిన్న సంఘటన జరిగిన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుందన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల సంఘటనలతో ప్రభుత్వం గురుకుల పాఠశాలల స్థితిగతులపై ప్రత్యేక దృష్టి సారించింది. అందుకే గతంలో ఎన్నడూ లేని విధంగా ఏసీబీ అధికారులను గురుకుల పాఠశాలల తనిఖీలకు పంపించడం విశేషం. తనిఖీల సందర్భంగా ఏసీబీ డిఎస్పి ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ



పాఠశాలలో సమగ్ర తనిఖీలు నిర్వహించి నివేదికను ప్రభుత్వ ఉన్నతాధికారులకు అందజేస్తామని వెల్లడించారు.

# సింగరేణి కార్మికులకు ఒక న్యాయమా? కాంట్రాక్ట్ కార్మికులకు ఒక న్యాయమా?

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**
రామగిరి మండలం పన్నూర్ గ్రామానికి చెందిన ఆడెపు శ్రీకాంత్ ను మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శిం చారు. ఓసీపీ-1 హెచ్.డీ ఓబి కంపెనీలో ఇటీవల బ్లాస్టింగ్ లో గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడు శ్రీకాంత్ ను ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. సింగరేణిలో పర్మనెంట్ కార్మికులకు ప్రమాదం జరిగితే సింగరేణి అధికారులు వారికి న్యాయం చేస్తున్నారని అన్నారు. మరి పర్మనెంట్ కార్మికుల ఒక న్యాయమా?,కాంట్రాక్టు కార్మికులకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం తగదని ఆయన అన్నారు. కంపెనీలో



జరుగుతున్న కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి మూలంగా కాంటాక్ట్ కార్మికుడికి కళ్ళు పోయే పరిస్థితి ఏర్పడిందని, అతనికి మెరుగైన వైద్యం అందించడంలో ఓబి కంపెనీ నిర్లక్ష్యం స్పష్టంగా తెలుస్తుందని ఆరోపిం చారు. సింగరేణి అధికారులు ఈ విషయంలో స్పందించకుండా ఓబి కాంట్రాక్టర్లు చేస్తున్న అరాచ కాలను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల వైఖరి చూస్తుంటే, దీంట్లో అంతర్యం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణిలో హెచ్.డి కంపెనీలో జరుగుతున్న ప్రమాద విషయాలను బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు. విధంగా జరిగినప్పటికీ కళ్ళు పోయే పరిస్థితి ఏర్పడినప్పటికీ ఏ అధికారి కూడా ఇంతవరకు స్పందిం చడం లేదు. అర్జీ-3 అధికారులు కూడా శ్రీకాంత్ ను పరామర్శించకపోవడం బాధాకరం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంటాక్ట్ కార్మికునికి హైదరాబాదులో కార్పొరేట్ హాస్పిటల్ మెరుగైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అతని కుటుంబానికి రూ.50 లక్షల డిపాజిట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట రామగిరి మండలం మండల శాఖ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షుడు తీగల శ్రీధర్ తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- పీఎస్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సిరిసిల్ల పట్టణం పీఎస్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా చేసి, ఔట్ పేషెంట్ రిజిష్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ బెడ్స్, తదితర వాటిని పరిశీలించారు. ప్రతీరోజూ ఎంత మంది రోగులు ఆరోగ్య కేంద్రానికి వస్తారు..? ఎలా వైద్యం అందిస్తారు..? ఎన్ని శాంపిల్స్ ను టీ హబ్ కు పంపిస్తారు అనే వివరాలను సంబంధిత మెడికల్ ఆఫీసర్ తో కలెక్టర్ ఆరా తీశారు. వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శించవద్దని, వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ కేసులపై కలెక్టర్ ఆరా తీశారు. ఎన్ని కేసులు రిజిష్టర్ అయ్యాయి.. ఎంత మంది మెరుగయ్యారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ఏఎన్ఎం లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. క్రమం తప్పకుండా ఏఎన్సీ చెకప్ లు చేయాలని ఆదేశించారు. తనిఖీలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మీప్రసన్న, సిబ్బంది ఉన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య మల్యాల**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది శ్రావణ మాసం సందర్భంగా భక్తులు తెల్లవారుజామున నుండి ఆలయానికి చేరుకొని శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి కూ లైన్ల లో బారులు తీరారు అనంతరం స్వామివారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

## స్పీడ్ బ్రేకర్ తో ఇబ్బంది పడుతున్న కార్మికులు

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



సింగరేణి ప్రాంత కోల్ కారిడార్ లో ఉండే రోడ్డు లలో ఎవరి నియంత్రణ ఉంది? ఎవరి అనుమతులు ఉన్నాయి? ఎవరి ప్రయవేక్షణ ఉంది? గత కొద్ది రోజు లుగా వీర్లపల్లి నుండి సిహెచ్ పి మధ్య లో గల రోడ్డు కి రెండు స్పీడ్ బ్రేకర్ లు వేయడం జరిగింది అది అతి దారుణంగా కార్మికులకు,కార్మిక కుటుంబాల కి ప్రయాణించే సమయాలలో తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి చాలా మంది కార్మికులు అదుపు తప్పి తీవ్ర గాయాల పాలు కావడం జరుగుతుందని కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గా ప్రసాద్ ఆరోపించారు. ఇటీవల సింగరేణి కార్మికుని సతీమణి రొంటాల సౌందర్య కింద పడి ప్రాణాలు కోల్పోవడం జరిగింది.పెద్దపల్లి జిల్లా పార్టీ పక్షాన ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేస్తూఈ స్పీడ్ బ్రేకర్ లకి అనుమతి ఇచ్చిన వారిని వేసిన వారిని కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేస్తూ ఇట్టి బాధ్యుల ను తక్షణ మే చట్టపరమైన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేస్తున్నము , యెడల కాంగ్రెస్ పార్టీ తరుపున హెచ్చరిస్తున్నాము అని అన్నారు.

## ,అనాధ చిన్నారులకు అండగా ఉంటాం

**- ఐదు వేలు ఆర్థిక సాయం అందించిన ఊషన్నపల్లి గ్రామ శాఖ**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం ఆశన్న పల్లి గ్రామానికి చెందిన మంద ఐలయ్య -భాగ్యమ్మలు ఇటీవల అన రోగ్యంతో మృతి చెందారు. కాగా వారి పిల్లలు అభిలాష్, మనీషాలు అనాధలయ్యారు. బాధిత అనాధ చిన్నారులను లక్కమారి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగారం మాజీ సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంద వెంకన్న, ఊషన్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కు దేవయ్య మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ముస్కు కొండయ్య, మాజీ అధ్యక్షులు ముస్కు దండ రామన్న, ఆశన్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మంద రాజిరెడ్డి, కదురు మల్లారెడ్డి తదితరు లు పరామర్శించారు. ఊషన్న పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో బాధిత చిన్నారులకు రూ 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. చిన్నారుల భవిష్యత్ కోసం తమ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. మనసున్న మహారాజులు దాతలు ఎవరైనా ఉంటే అనాధ చిన్నారులను ఆదుకోవాలని కోరారు.





# ప్రజా ప్రతినిదులు జర్నలిస్టుల చెవిలో పూలు పెడుతున్నారు

## - అర్ధనగ్నంగా జర్నలిస్టుల నిరసన

**సూర్య జగిత్యాల**

ప్రజా ప్రతినిదులు జర్నలిస్టుల చెవిలో పూలు పెడుతున్నారనీ టీయూడబ్ల్యూజే జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీసు ముందు దీక్ష చేస్తున్న జర్నలిస్టులు చెవిలో పూలు పెట్టుకొని, స్థానిక తాహసిల్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లడుతు గత 11రోజుల నుండి నిరసన దీక్షలు చేస్తున్న ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ లు అందరు పేద మధ్యతరగతి కి చెందిన వారేనని అన్నారు. అరకొర వసతులతో, ఇంటి రెంట్ కూడా కట్టే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఇండ్లస్థలాల కోసమే పోరాటం చేస్తున్నామన్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోతే గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు పట్టించుకోని వెంటనే ఇండ్ల స్థలాలు కల్పించాలని డిమాండ్ చేశారు.



**అందరూ శాకాహారులే రొయ్యల ముల్లెటువాయే**

జర్నలిస్టులు చేపడుతున్న దీక్షకు హాజరైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నక్క లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అనే సమస్య జటిలంగానే మారిందన్నారు. పాలకులందరూ మీకు న్యాయం చేస్తాము మీకు మేమున్నామంటున్నారే తప్ప పాలకుల వల్ల మాకు ఒరిగిందేమీ లేదన్నారు. అందరూ శాకాహారులే కానీ రొయ్యల ముల్లెటువాయే అన్న చందంగా మా పరిస్థితి మారిందన్నరు. ఈ దీక్షా శిబిరానికి, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ తో పాటు అంజయ్య పటేల్, అమిరిశెట్టి లక్ష్మీనారాయణ,శంకర్,రాజం వాకర్స్ అసోసియేషన్ వొల్లెం మల్లేశం, వి ప్రభాకర్ రావు, ఎ. శ్రీనివాస్,సతీష్ కుమార్, వెంకటరమణ, పురుషోత్తం, సిద్ధార్థ గౌడ్, నగేష్, మధుకర్ రెడ్డి, నరేష్, వీరితోపాటు, బీర్పూర్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు ఎస్ రవీందర్, వేణుగోపాల్, రాజేష్, శ్రీనివాస్, పూర్ణచందర్, లతోపాటు, క్రిస్టియన్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బడుగు లాజరస్, దీక్ష శిబిరానికి చేరుకుని సంఘీభావం తెలిపారు. శిబిరంలో పాల్గొన్న, బి సంపూర్ణ చారి,బి అంజయ్య, బండ స్వామి, బి నారాయణ రెడ్డి,ఎస్ రాజేంద్ర శర్మ, ఏం మధుసూదన్, సిహెచ్ నరేష్,కె రంజిత్ లకు అఖిలభారత బ్రాహ్మణ సేవా సంఘం జగిత్యాల అధ్యక్షులు మోతే ఉమాకాంత్ శర్మ ,మేడిపల్లి శ్రీనివాస్ శర్మ ,శ్రీధర గణపతి శర్మ ,కొత్తపల్లి శ్రీనివాస్ శర్మ , రాజగోపాల్ రావు, మెట్ట కిరణ్ లతోపాటు సభ్యులు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, లతోపాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# పోస్టు కార్డులపై సీఎంకు సీనియర్ సిటిజెన్ల వినతులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు పోస్టు కార్డులపై వినతులు రాసి పంపారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వంకు వారధులుగా అహర్నిశలు పనిచేస్తున్న జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇండ్లలో ఉంటూ యాజమాన్యాలు ఇచ్చే కొద్దిపాటి భత్యాలతో కుటుంబాల పోషణలో పలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు సత్వరంగా ఇళ్ల స్థలాలు, నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని పోస్టు కార్డుల ద్వారా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,నాయకులు బొల్లం విజయ్, దేవేందర్ రావు, నారాయణ, సత్యనారాయణ, పబ్బా శివానందం,కండ్లే గంగాధర్,ఒజ్జల బుచ్చిరెడ్డి, బి.రాజేశ్వర్, ఎం.డి.యాకూబ్, పి.సతీష్ రాజ్, సింగం గంగాధర్,బొబ్బాటి కరుణ, విజయ లక్ష్మి, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎస్జిటిలకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి

**సూర్య బీర్పూర్**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత నమోదు లో భాగంగా మంగళవారం బీర్పూర్ మండలంలోని పలు పాఠశాలలను సందర్శిస్తూ, సమస్యలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్ మాట్లాడుతూ ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ ఎం పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలుగా ఉన్న ఐదు డీఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్సీ కమిటీ నివేదికను తెప్పించుకొని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయాలని,భాషా పండితులు, పీఇటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేయాలి. 010 ద్వారా వేతనాలు చెల్లించాలి. కేజీబీవీ యూఆర్ఎస్ ఉపాధ్యాయులు సిబ్బందికి కనీసం మూలవేతనం చెల్లించాలని,మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీవో ద్వారా మ్యూచ్ వల్ బదిలీ చేయబడిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న 13 జిల్లాల స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల గోవర్ధన్, జిల్లా కార్యదర్శి సిర్ప నాగభూషణం, మండల బాధ్యులు ప్రకాష్, భీమరాజ్, మధు సూదన్, సుజాత, చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన డిప్యూటీ సిఎం కు ధన్యవాదాలు

## - ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్.

**సూర్య మెట్‌పల్లి:-**



మెట్‌పల్లి మండలం పెద్దపూర్ గురుకులంలో మృతిచెందిన గణదిత్య, అనిరుధ్ అను విద్యార్థుల కుటుంబాలకు ఐదు లక్షల నష్ట పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రకటించిన తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. పెద్దపూర్ గురుకులంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలపై స్పందించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం జిల్లా ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగంతో గురుకులాన్ని సందర్శించారు. ఈసందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ మరణించిన విద్యార్థులకు నష్టపరిహారం మరియు ఉద్యోగాలతో పాటు గురుకులంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు కు భరోసా ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నమని సహకరించిన ప్రజాప్రతి నిధులకు, అధికారులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగా రావుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నష్టపరిహారం, ఉద్యోగం భాదితులకు తొందరలో అందించాలని పేట భాస్కర్ తో పాటు నాయకులు అల్లూరి మహిందర్ రెడ్డి, కొంతం రాజం,అన్నం అనీల్, ఎలిశెట్టి గంగారెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, ఇట్యాల రాజేందర్, గొరుమంతుల ప్రవీణ్, శనిగారపు రాజేష్ లు కోరారు.

# లక్ష రూపాయలు సరే తులం బంగారం జాడేది?

**సూర్య గొల్లపెల్లి**



ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కళ్యాణ లక్ష్మి చెక్కులు లక్ష రూపాయలు మాత్రమే పంపిణి చేస్తున్నారని మరి తులం బంగారం జాడేదని బీజేపీ మహిళా మోర్చా ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ సింగు అంజలి ప్రశ్నించారు. గొల్లపల్లిలో మంగళవారం వారు మాట్లాడుతూ 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు అనేక హామీలిచ్చి ఓట్లు దండుకొని గెలిచిన తరవాత మహిళలను మోసం చేశారని విమర్శించారు. ప్రతి మహిళకు గృహజ్యోతి పథకం కింద 500లకే సిలిండర్ అని మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు సోనియాగాంధీ జన్మదినం సందర్బంగా 2023 డిసెంబర్ 9 తారీఖునుండి ఇస్తామని పెళ్లి చేసుకునేవారు డిసెంబర్ 9 తర్వాత చేసుకొండని తులం బంగారం పొందండని ప్రచారం చేసి అధికారంలోకి వచ్చాక మహిళలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. డిసెంబర్ 9 తర్వాత పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకి తులం బంగారం వెంటనే పంపిణి చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా మోర్చా మండల అధ్యక్షులు కల్లూరి శిరీషతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తీరంగ్ బైక్ ర్యాలీ విజయవంతం

## - బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్

**సూర్య కోరుట్ల రూరల్**



భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తీరంగ్ కార్యక్రమంలో భాగంగా తిరంగా యాత్ర బైక్ ర్యాలీ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని యూసుఫ్ నగర్ నుండి ఐలాపూర్ వరకు నిర్వహించారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సికిందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ లు మాట్లాడుతూ దేశం లో స్వాతంత్రం వచ్చి 76వ సంవత్సరం లో అడుగు పెట్టిన సందర్భంగా ప్రతి ఇంట దేశభక్తి నింపాలని ఆలోచనతో నరేంద్ర మోడీ హర్ ఘర్ తీరంగ్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చారని వారు అన్నారు. అందులో భాగంగా ఈ నెల 12 నుండి 15వ తారీకు వరకు ప్రతి బూతులో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరూ దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న నాయకులను స్మరించుకోని బూతు స్థాయిలో వారికి నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలడానికి పతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కోరుట్ల మండల అధ్యక్షులు పంచరి విజయకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్ యూసుఫ్ నగర్ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్న, నరేందర్, వెంకటాపూర్ సర్పంచ్ తోటలింగారెడ్డి, జోన్పల్లి ఉపసర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు విటల్ రాజేందర్రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు వెంకటరెడ్డి రాజు, ఓబిసి మూర్చ మండల అధ్యక్షులు చల్ల లింగ రెడ్డి, బూత్ అధ్యక్షులు నక్క మల్లారెడ్డి, శిరీష్, భూమానందం, మహేష్, రాజు, విష్ణు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దుంపేట గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు నాగరాజు పంపిణీ చేశారు. తీగల పెద్ద జలపతి కి రూ:18 వేలు, సుద్దాల రాము కు రూ: 27 వేల చెక్కులను అందజేశారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మాకు డబ్బులు రావడానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నియోజక వర్గ కన్వీనర్ ఆకుల సంతోష్, తీగల నరేష్, చెదలు రమేశ్, పాలేపు రాజేందర్, శృంగారపు రమేశ్, తీగల రవి, ఆకుల పెద్ద గంగారెడ్డి, తోట శరత్, శ్రీరాముల రవి, తదితరులు ఉన్నారు.

# బంగ్లాదేశ్ హిందువుల పై దాడికి నిరసనగా ర్యాలీ

**సూర్య జగిత్యాల**

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడికి నిరసనగా మంగళవారం జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ పార్కు వాకర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా హిందువులపై దాడికి నిరసనగా మృతుల ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి హిందువుల ఐక్యత కొరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వాకర్లు పాల్గొన్నారు.



# బీసీల ఐక్యతతోనే భవిష్యత్ తరాలకు మేలు కలుగుతుంది

## - బీపీ మండల్ కమీషన్ అమలై ఉంటే మన తలరాతలు మారేవి

## - 20న బీసీ సదస్సుకు బీసీలు అందరూ హాజరై విజయవంతం చేయాలే

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



కుల సంఘాలు, రాజకీయ సంఘాలకు అతీతంగా బీసీలంతా ఐక్యమైతే రాబోయే భవిష్యత్ తరాలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఈ నెల 20న ఎం బి గార్డెన్ లో తలపెట్టిన బీసీ సదస్సుకు సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలంతా ఒక్కతాటిపైకి రారని,కులాలుగా విభజింపబడి ఉన్నారని, కుల మత్తులో ఉన్నారనే అపోహాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బీసీలంతా సమిష్టిగా ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో బీసీ సదస్సు పేరుతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. కుల సంఘాలు, రాజకీయ సంఘాలు కాకుండా కేవలం బీసీ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సదస్సుకు కుల సంఘాలు, రాజకీయ పార్టీలోని ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు హాజరు కావాలని ఆయన అన్నారు. ఆనాడు బీపీ మండల్ కమీషన్ అమలై ఉంటే ఈనాడు మన తలరాతలు మారి ఉండేవని ఆయన వివరించారు. ఈనాడు బీసీ కులగణన జరుగాలని అందరూ ముందుకు వచ్చారని, ముఖ్యంగా బీజేపీ పార్టీ నాయకులు సైతం ఈ విషయమై కొన్ని చోట్ల ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారి ఆందోళనలకు ఇక్కడికే పరిమితం కాకుండా కేంద్రానికి చేరాలన్నారు. అయితే ఈనాడు ఎదిగిన కొద్ది మరిన్ని ఆశల కోసం ముందుకు పోతున్నామని, మన తోటి వాళ్ల కోసం మనం మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడ అవకాశం వస్తే అక్కడ బీసీ ఐక్యతను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 20న నిర్వహించే బీసీ సదస్సుకు జిల్లాలోని బీసీలంతా హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘువీర్ సింగ్, కౌశిక హరి, దాసరి ఉష, గంట రాములు, పూదరి సత్యనారాయణ గౌడ్, నల్లవెల్లి శంకర్, ఏగోలపు శంకర్ గౌడ్, కనవేన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మరణలోనూ.. గ్రామస్తుల మహోపకారం

## -నేత్రదానంతో నలుగురికి కంటి వెలుగులు

## -ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు

## -సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**




తల్లి మరణించిన విషాదంలో కూడా... ఆమె కుటుంబ సభ్యులు సమాజ హితం కోసం మృతురాలి నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. మంగళవారం రాజాపూర్ గ్రామంలో నివసించే బుగ్గే కొమురక్క(56) అనారోగ్యంతో మరణించగా సదాశయ బాధ్యులు మాజీ జెడ్పిటిసి గంటా వెంకటరమణారెడ్డి నేత్రదానం గురించి తెలిపినా వెంటనే నేత్రదానానికి ముందుకు వచ్చారు.అత్యంత బాధలో కూడా ఇద్దరు అందులో వెలుగులు నింపడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు కొడుకు నవీన్, కూతుర్లు సువర్ణ,సుజాత, కుమారస్వామి లు ముందుకు వచ్చారు. నేత్ర దానంపై మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా అధ్యక్షురాలు వెల్ది కవిత ఆనంతరాములు, పట్టణ అధ్యక్షురాలు అన్నపూర్ణ, అభినందించారు

# టిపీసీసీ మీడియా కో ఆర్డినేటర్‌గా చౌదరి గౌడ్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



కాంగ్రెస్ అనుబంధ తెలంగాణ మీడియా, కమ్యూనికేషన్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన కమ్మగోని చౌదరి గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చౌదరి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల వలే పనిచేసిన ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాంమోహన్ రెడ్డి, ఏఐపీసీ రీసెర్చ్ హెడ్ నవీక, ఇర్ఫాన్, మీడియా కమ్యూనికేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇబ్బందికరంగా మారిన ఆలయం రోడ్డు

**సూర్య కమాన్‌పూర్**



పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని ప్రముఖ ఆలయమైన ఆదివరాహస్వామి ఆలయానికి భక్తులు వెళ్లేందుకు ఇబ్బంది తప్పడం లేదు. నిత్యం వేలాది సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అయితే స్వామివారి ఆలయానికి వెళ్లే రోడ్డు బురదమయంగా మారడంతో భక్తులకు దారి కష్టాలు తప్పడం లేదు. ఈ నెల 16 నుంచి 3 రోజుల పాటు స్వామివారి జయంత్యుత్సవాలు జరగనున్నాయి. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో అర్జీవన్ జిఎంకు సన్మానం

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



అర్జీవన్ జిఎం లలిత్ కుమార్ మేనేజర్ నెహ్రూ వకీల్ పల్లి మైన్ ఏజెంట్ గా పదోన్నతపై వెళుతున్న సందర్భంగా వారికి జీడికే11 ఇంక్లైన్ గని యందు సన్మానకార్యక్రమం నిర్వహించబడింది. అట్టి కార్యక్రమానికి హాజరై విజయ వంతం చేసిన మన బ్రాంచ్ సెక్రటరి ఆరేల్లి పోషం,ఫిట్ కమిటీ సేఫ్టీ కమిటీ వర్క్స్ కమిటీ ఏఐటీయూసీ కార్యకర్తలు, కార్మిక సోదరులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**సూర్య- పెద్దపల్లి రూరల్**



మండలంలోని నిట్టూరు జడ్పీహెచ్ స్కూల్ లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి పిల్లలకు అవగాహనా కల్పించారు. పిల్లలకు బాల్య వివాహాలు బాల కార్మికులు బడి బయట పిల్లలు తప్పి పోయిన పిల్లలు పోక్స్ చట్టం గురించి పైన తెలిపిన వాటి గురించి పిలకు అవగాహన కల్పించారు. పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న ఈ 1098 ఫోన్ చేయాలనీ, మొబైల్ ఫోన్ కి దూరంగా ఉండాలని పిల్లలకు సూచించారు. ఎలాంటి ఆపద ఉన్న ఈ హెల్ప్ లైన్ కి కాల్ చేయాలనీ అన్నారు .ఈ కార్యక్రమం లో చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ సతీష్, కేసు వర్కర్ మమత , స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓసీపీ-2 ప్రాజెక్ట్ అధికారికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఓసీపీ-2 ప్రాజెక్ట్ అధికారిగా నూతనంగా విధులలో చేరిన సందర్భం గా చిట్ట వెంకటరమణను మంగళ వారం ఘనంగా సన్మానించారు. మైనింగ్ స్టాఫ్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించారు.

# యువతులను వేధిస్తే కఠిన చర్యలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వశ్రీరాంపూర్ మండలంలో ఏస్ హెచ్ జి మండల సమాఖ్య వీ ఓ మీటింగ్ సమావేశంలో కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు, సఖి కేంద్రం, చైల్డ్ లైన్ ఉమ్మడిగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దారవేణి స్వప్న మాట్లాడుతూ మహిళల హక్కుల గురించి, జెండర్ ఈక్వాలిటీ, సైబర్ క్రైమ్, గృహహింస, వరకట్న వేధింపులు, పనిచేసే చోట వేధింపుల గురించి, వివరించారు. అలాగే సఖి సెంటర్ అందించే ఐదు రకాల సేవలను గురించి, హెల్ప్ లైన్ నెంబర్లు 100,181,1098,112, 1930,14567 వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఉమ మాట్లాడుతూ చైల్డ్ డెవలప్మెంట్, చైల్డ్ డ్రాప్ అవుట్, చైల్డ్ జెండర్ ఈక్వాలిటీ, చైల్డ్ ట్రాఫికింగ్ , తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కనకయ్య, కేజీబీవి ఏస్ ఓ శ్రీదేవి, సఖి పారా మెడికల్ స్టాఫ్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో లాభాల వాటాపై త్వరలో ప్రకటన

## -ఏఐటియుసీ అధ్యక్షులు వాసిరెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో లాభాల వాటా త్వరలో ప్రకటనకు యజమాన్యం అంగీకరించిందని గుర్తింపు సంఘం ఏఐటియుసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంగళవారం అడ్రియాల గని పై ఏర్పాటు చేసిన గేటు మీటింగ్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లాభాల వాటాతో పాటు వార్షిక టర్నోవర్ ను త్వరలో ప్రకటించడానికి యాజమాన్యంతో చర్చించడం జరిగిందన్నారు. పాత ఎస్.డి.ఎల్, ఎల్.హెచ్.డి లు యంత్రాల స్థానంలో కొత్త మిషనరీ ని త్వరలో అన్ని బావులలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏ.ఎల్.పి లో ఉన్న అన్ని వసతులను మెరుగు పరచుటకు మేనేజ్ మెంట్ తో చర్చించడం జరిగిందన్నారు. సర్వీసు పోస్టుల ను త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని, కౌన్సిలింగ్ లో వచ్చిన వారిని రిలీవు చేయించుటకు మాట్లాడమన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి.రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, అసంఘటిత కార్మిక వర్గ ఇన్చార్జి బుర్ర తిరుపతి,ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య, ఏ ఎల్ పి అసిస్టెంట్ సెక్రటరీ కుమార్ లు పాల్గొన్నారు.

# విద్యార్థినీలకు ప్లేట్స్ పంపిణి

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు మాధవ సేవ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారి ఆధ్వర్యంలో 200 ప్లేట్లను మంగళవారం కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాధవ సేవ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మాధవ రావు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న సమయం నుండి సేవా సమితి ప్రోగ్రాంలో పాల్గొంటూ తోచినంత సహాయం చేస్తూ జిల్లాలో మాధవ సేవా సమితి అధ్యక్ష పదవి చేపడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని సేవా సమితి ద్వారా సేవలు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే గతంలో ముత్తారం ప్రభుత్వ కళాశాలలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సేవ సమితి విద్యార్థులకు ప్లేట్స్ పంపిణి చేసాం అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కమల మాట్లాడుతూ రిటైర్మెంట్ అయిన ఉద్యోగి ఇంట్లోనే సేద తీసుకుంటూ ఉండవలసిన వయసులో కూడా తన వంతు సహాయ సహకారాలు చేస్తున్నటువంటి ఎల్లంకి మాధవరావు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ప్లేట్స్ పంపిణి చేయడం చాలా అభినందనీయమని ఆమె కొనియాడరు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడు జంగపెల్లి రాజేశం పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు

**సూర్య ఓదెల**

మండలంలోని గూడెం గ్రామంలో వీధి కుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి గ్రామానికి చెందిన నేరేళ్ల వినయ్ , రేగుల ప్రసాద్ ఆరు సంవత్సరాల వయసు గల బాలుడి పై కుక్కలు దాడి చేశాయి . దీంతో తన చేతికి ,నడుము కు గాయాలయ్యాయి స్థానికులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విధి కుక్కల బారి నుంచి కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# సేఫ్టీ మోకుల పై గౌడ కులస్తులకు అవగాహన

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలో కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకు) మీద గౌడ సోదరులకు అవగాహన & వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాక్, మౌంటెన్ క్లైమ్బింగ్‌లో నిష్ణాతులైన శిక్షకుల ద్వారా కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీమోకు) ఉపయోగించు విధానం, మెలుకువలు నేర్పించారు. గీత కార్మికులుకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఉండాలని కరీంనగర్ గౌడ బిడ్డ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గం కు 100 కాటమయ్య



రక్షణ కవచం కిట్లు మంజూరు చేసిన బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జిల్లా గౌడ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికుల అందరికి కాటమయ్య రక్షణ కవచం కిట్లు ఇస్తారు అని తెలియచేసారు. ఆనంతరం వనమహోత్సవం సందర్భంగా ఎక్సైజ్ సుపరిండెంట్ పగిడిపల్లి శ్రీనివాస్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ఎక్సైజ్ సిఐ అశోక్ కుమార్, ఎస్సై విజయ భాస్కర్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్ మొక్కలు నాటారు. కార్యక్రమం లో చొప్పదండి మండల గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, బొడిగెనందయ్య, బొడిగె హనుమంతు, బుర్ర మల్లికార్జున్, పొన్నం లచ్చయ్య, బూరుగుకుమార్ స్వామి, బొడిగె శ్రీనివాస్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి కోసం వంట వార్పు

**సూర్య గన్నేరువరం**



గత పార్లమెంటు ఎన్నికల సమయంలో మానేరు డ్యామ్ నుంచి గన్నేరువరం వరకు బ్రిడ్జి నిర్మిస్తానని బండి సంజయ్ అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చి మార్చారని బ్రిడ్జి సాధన కమిటీ లీడర్లు సంపత్ ఉదయ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం మైలారం నుండి మానేరు పరివాహ ప్రాంతం మైసమ్మ గుట్ట వరకు వివిధ గ్రామాల ప్రజలతో ర్యాలీగా వెళ్లి వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిడ్జి లేని కారణంగా సమయానికి వైద్యం అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాలకు చెందిన 100 గ్రామాల ప్రజలకు కరీంనగర్ దగ్గరవుతుందన్నారు. బ్రిడ్జి నిర్మిస్తానని చెప్పడంతో నమ్మి ఓటేశామని రెండుసార్లు ఎంపీగా గెలిచిన తర్వాత కూడా బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టకపోవడం దారుణం అన్నారు. ప్రజల సౌకర్యం కొరకు వెంటనే బ్రిడ్జి నిర్మించాలని లేదంటే రాజీవ్ రహదారిపై మూడు మండలాల ప్రజలతో భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ అధ్యక్షులు సంపతి ఉదయ్ కుమార్, సిపిఐ కాంతాల అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పురంశెట్టి బాలయ్య, రామచంద్రరావు, మాజీ సర్పంచ్ జక్కనపల్లి సత్తయ్య, తోట రాజేశం, నూకల తిరుపతి, మర్రి వెంకట మల్లు, సుద్దాల రాయమల్లు, నూకల మల్లయ్య, నూకల చింటూ జక్కన్న పెల్లి రాజకుమార్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**



హర్ ఘర్ తిరంగా యాత్ర అభియాన్ కార్యక్రమంను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలో మంగళవారం బిజెపి నాయకులు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఒక్కరు వారి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరంగా యాత్ర ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు గంగిశెట్టి ప్రభాకర్, కొలిపాక వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, తూముల శ్రీనివాస్, యాంసాని శశిధర్, యాళ్ల సంజీవ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, మునిగంటి నాగరాజ్, బొరగాల సారయ్య, నగేష్, దండ సమ్మిరెడ్డి, కుసుమ సమ్మయ్య, క్యాస వెంకటేష్, మదిర రమేష్, గుల్ల అనిల్, హరీష్, తుర్పాటి రాజ్ కుమార్, ఒడ్నాల విజయ్, భూతం సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**సూర్య, హుజురాబాద్:**



హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేసేలా చూడాలని, ఇందుకోసం బిజెపి శ్రేణులందరూ తగిన కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ లో ఆయన తన ఇంటి పైన జాతీయ జెండా ఎగరేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 నుండి 15 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉన్నందున బిజెపి శ్రేణులు తగిన కార్యాచరణతో ముందుకు సాగి ప్రోగ్రాంలన్నింటిని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు గంట సంపత్, గుర్రం సంతోష్, సారంగపాణి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కావేటి పరమేశ్వర్ గురుస్వామి స్వామికి

## "అయ్యప్ప సేవా రత్న" అవార్డు ప్రధానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన కావేటి పరమేశ్వర్ గురు స్వామికి అయ్యప్పసేవా రత్న అవార్డును ప్రధానం చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని కాంచీ పురంలో జరిగిన "అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ" జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 18 మంది గురుస్వాములకు అయ్యప్ప సేవా రత్న అవార్డులను అందించారు. ఫౌండర్, మేనేజింగ్ ఫౌండర్ ట్రస్టీ పి.ఎన్.కే మీనన్, అధ్యక్షుడు అయ్యప్ప దాస్, ప్రధాన కార్యదర్శి బేతి తిరుమలరావు ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్ప దేవాలయ మాజీ మేల్ శాంతులు శశికుమార్, దామోదరన్ నంబూద్రీ అయ్యప్ప సేవా రత్న అవార్డును కావేటి పరమేశ్వర్ స్వామికి అందించారు. ఈ సందర్భంగా కావేటి పరమేశ్వర్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో కరీంనగర్ జిల్లాలో అయ్యప్ప మాలధారణ చేసే స్వాములు, అయ్యప్ప సేవ సమితి సభ్యుల ఆశీస్సులు, సహకారంతోనే ఈ అవార్డు లభించిందన్నారు. అవార్డు రావడం సంతోషకరంగా ఉందని, ముఖ్యంగా ఈ అవార్డును జీవిత భాగస్వామి కావేటి శైలజ, కరీంనగర్ అయ్యప్ప భక్తులకు అంకితమిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నిరంతర అయ్యప్ప స్వామి నామస్మరణతో మరింతగా అయ్యప్పకు సేవ చేసుకోవడానికి, మాల ధారణ చేపట్టే అయ్యప్పలకు తగిన తోడ్పాటును అందించడానికి, సేవ చేయడానికి తగిన కృషి చేస్తానని గురుస్వామి కావేటి పరమేశ్వర్ ఈ సందర్భంగా తెలిపారు. తన సేవను గుర్తించి అవార్డును అందించిన కమిటీకి, సీనియర్ గురుస్వాములకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

**సూర్య గన్నెరువరం**



హన్మాజిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నిరుపేద సంపతి పరుశురాం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 50కిలోల బియ్యం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మాజి పల్లె మాజీ సర్పంచ్ చంద్రా రెడ్డి, నాగయ్య, పరునంది సంజీవ్ ,తాడూరి వంశీకృష్ణారెడ్డి, లింగంపల్లి హరి, తాళ్లపల్లి రవి గౌడ్, నందికొండ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు

**- ఎస్ ఐ తిరుపతి**

**సూర్య, వీణవంక**

అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకొనబడతాయని ఎస్ఐ తిరుపతి తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో విలేజ్ పెట్రోలింగ్ డ్యూటీ చేస్తుండగా పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో పోలీసు వారికి ట్రాక్టర్ టిజి02టిఆర్ 5924/5568 గల ఇసుక లోడుతో ఎదురైంది. ఇసుక రవాణా చేయుటకు అనుమతి పత్రాలు లేకపోవడంతో ఆ ట్రాక్టర్‌ను డ్రైవర్, ఓనర్ ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొని వచ్చి డ్రైవర్ చెవుల అనిల్, ఓనర్ చెవుల కొమురయ్యల పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు.

## జాతీయ రహదారి పక్కన వ్యర్థపదార్థాలు పడేసే వ్యక్తులకు జరిమానాలు విధించాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి బ్యూరో**



జాతీయ రహదారి పక్కన చెత్త కుప్పలు పోసిన వారిని గుర్తించి జరిమానా విధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మున్సిపల్ కమిషనర్ సుజాతను ఆదేశి ంచారు. కామారెడ్డి మండలం రామేశ్వర్ పల్లి శివారులో డంపింగ్ యార్డ్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. పట్టణంలోని చెత్త చెదారాన్ని ఇక్కడికి తీసుకువచ్చి వేస్తారని మున్సిపల్ కమిషనర్ సుజాత కలెక్టర్కు వివరించారు. 16 ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డ్ ఉందని చెప్పారు. ఇక్కడ వేసిన చేతతో కంపోస్టు ఎరువులు తయారు చేస్తున్నామని తెలిపారు. 44వ జాతీయ రహదారి పక్కన ఫంక్షన్ హాల్ కు సంబంధించి నా వ్యక్తులు వ్యర్ధ పదార్థాలను పడేయడం వల్ల దుర్వాసన వస్తుందని స్థానికులు తెలిపారు. వ్యర్థ పదార్థాలు జాతీయ రహదారి పక్కన పడేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు సూచించారు.

## చొప్పదండి ప్యాక్స్ ను సందర్శించిన పలు రాష్ట్రాల ప్యాక్స్ అధికారులు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాన్ని బర్డ్ మంగళూరుకు చెందిన సీనియర్స్ ఆఫీసర్స్ బృందంతో పాటు జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి వివిధ రాష్ట్రాల సహకార బ్యాంక్ అధికారులు సందర్శించారు.సొసైటీ అధ్య క్షులు వేల్మ మల్లారెడ్డి వారికి సంఘం అందిస్తున్న వివిధ రుణాలు, సేవల గురించి వివరించారు. చొప్పదండి సహకార సంఘానికి ఎల్లవేళలా సహాయ సహకారాల అందిస్తున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు, సీఈవో సత్యనారాయణ రావు లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పి డి సి రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ సహకార సంఘం అందిస్తున్న వివిధ రకాలైనటువంటి సామాజిక సేవలను,రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, సిబ్బందికి ఇన్సూరెన్స్ సౌకర్యం రైతులకు ఇచ్చే డివిడెంట్ ఇతరత్రా సేవల గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ డీజీఎం ఇంతియాజ్ అలీ, కేడీసీసీ చొప్పదండి బ్రాంచ్ మేనేజర్ మనోజ్ కుమార్,సూపర్వైజర్ చంద్ర రెడ్డి,సహకార సంఘం డైరెక్టర్ గుర్రం ఆనంద్ రెడ్డి, సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## డిఎస్పి జితేందర్ రెడ్డి దాతృత్వం :ట్రాక్ సూట్స్ వితరణ

**సూర్య, చొప్పదండి**



మండలంలోని రేవెల్లి గ్రామ వాస్తవ్యులు ఇంటెలిజెన్స్ బ్యూరో హన్మకొండలో డిఎస్పీగా పనిచేస్తున్న మావురం జితేందర్ రెడ్డి, వారి తండ్రి రిటైర్డ్ టీచర్ రామ్ రెడ్డి లు యుపిఎస్ రేవల్లి పాఠశాలకు రూ.15000 రూపాయల విలువైన షూస్ ట్రాక్ షూట్ ని వితరణగా అందించారు. అనంతరం జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తన సొంత ఊరు పాఠశాలకు సహాయం చేయడం అంతులేని ఆనందాన్ని, మరచిపోని అనుభూతిని కల్గిస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చది వితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చన్నారు. హెచ్ఎం ఆనందం మాట్లాడుతూ ఒకపక్క డిఎస్పీగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలు అందిస్తూనే, మరోపక్క భవి ష్యత్తులో భారతదేశ సంపదగా నిలిచే విద్యార్థులకు సహాయం చేయడం పట్ల డి.ఎస్.పి జితేందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్య క్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ తెరిసా మాటలను డీఎస్పీ జితేందర్ రెడ్డి ఆచరణలో నిజం చేసి చూపారని, తీసుకోవడంలో కన్నా తిరిగి ఇవ్వడం నిజ మైన సంతృప్తి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న జంక్షన్‌లలో భాగంగా హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ విగ్రహం జాతీయ రహదారి కల్లూరు రోడ్డు జంక్షన్(చౌరస్తా) సిగ్నల్ వద్ద ఇట్టి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అలాగే ఆ చౌరస్తా దగ్గరిలోనే శివాజీ నగర్ ఉంది కాబట్టి కల్లూరు రోడ్డు జంక్షన్ కి శివాజీ చౌక్ గా నామకారణ చేయాలని వారు కోరు.ఈ కార్యక్రమం లో కోరుట్ల భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 14 ఆగష్టు 2024




# అక్రమ విద్యుత్ కనెక్షన్లతో కాలిపోతున్న ట్రాన్స్ఫార్మర్ లు

## - లో వోల్టేజ్ కారణంగా ఎండుతున్న పంటలు

## - సెస్ కార్యాలయం ముందు రైతుల నిరసన

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట తండాకు చెందిన రైతులు అక్రమ విద్యుత్ కనెక్షన్ల వలన విద్యుత్తు సరఫరా సరిపోక మోటార్లు నడవ డంలేదని వరి పొలాలు ఎండిపోతు న్నాయని సెస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సెస్ కార్యాలయం ముందు రైతులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పొలాల దగ్గర అమర్చిన విద్యుత్ ట్రాన్స్ఫార్లపై ఓవర్లోడ్ వలన మోటార్లు నడవడం లేదని, ఎలాంటి పర్మిషన్ లేకుండా కొందరు వ్యక్తులు అక్రమంగా మోటార్లను నడిపించడం ఇబ్బంది అవుతుందని



సెస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహ వ్యక్తం చేశారు. మా సమస్యను చెప్పుకోవడానికి సెస్ కార్యాలయానికి వస్తే ఏఈ అందుబాటులో లేరని వాపోయారు. రైతులు అక్కి మహిపాల్, అప్పరవెల్లి నారాయణ, లిబియా నాయక్, కైలాసం లాల్ సింగ్ ఇస్లావత్ రవి లింబా పంతుల్య లాల్ సింగ్, మోహన్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

**-సెస్ ఏఈ ఋషిక వివరణ**

లింగన్నపేట తండా రైతుల సమస్య మా దృష్టికి వచ్చింది. తొందరలోనే విద్యుత్తు సమస్య ను పరిషరీస్తాం. మోటార్లకు పర్మిషన్ లేని రైతులు తొందరగా పర్మిషన్ తీసు కుంటే ఎక్కువ కేపాసిటీ ఉన్న ట్రాన్స్ఫార్మర్ మం జూరి చేస్తాము.అక్రమ విద్యుత్తు కనెక్షన్లను వెంటనే తొలగించి చర్యలు తీసుకుంటాం.

## సౌందర్యలహరి కుంకుమార్చన

**సూర్య సిరిసిల్ల టౌన్**



పవిత్ర శ్రావణమాసం పురస్కరించుకొని సుహాసినిల అఖండ సౌభాగ్య సిద్ధి కోసం సౌందర్యలహరి కుంకుమార్చన, సౌంద ర్యలహరి హవనం కార్యక్రమం నేత్ర పర్వంగా నిర్వహించారు. సిరిసిల్ల శ్రీ దుర్గా భవాని సేవాసమితి ఆధ్వర్యంలో పవిత్ర శ్రావణమాసం పురస్కరించుకొని మహిళల అఖండ సౌభాగ్య సిద్ధి కోసం సిరిసిల్ల కళ్యాణ లక్ష్మి గార్డెన్ లో సౌందర్యలహరి కుంకుమార్చన, హవనకార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు.మంగళంపల్లి వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చగా మంగళవారం ఉదయం నుంచి లలితా కుంకుమార్చన సౌందర్యలహరి పారాయణం,ొ వామం, కుంకుమ పూజలు,100శ్లోకాలతో పారాయణం గావిం చారు. సుమారు 500 మంది సుహాసినిలు ఈ సౌందర్యలహరి కుంకు మార్చన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ మహత్తర కార్యక్రమం బచ్చు మోహన్ వీణల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## కోనరావుపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్ ఆవరణలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా సాసర్ల గంగాధర్(నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా మంగళగిరి శ్రీనివాస్(వార్త), తడుక శ్రీనివాస్(సాక్షి), ప్రధాన కార్యదర్శి గా జొన్నల రాజు(నవతెలంగాణ), గౌరవ అధ్యక్షులు గా రొక్కం దేవరెడ్డి(ఆంధ్రజ్యోతి), కోశాధికారి గా తాళ్లపల్లి దిలీప్ (V6వెలుగు),కార్యవర్గ సభ్యులుగా తాళ్లపల్లి శ్రీకాంత్(సూర్య), యెల్లె శ్రీనివాస్(మన తెలంగాణ), కస్తూరి తిరుపతి రెడ్డి(జనం సాక్షి) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో కళా ప్రదర్శన

**సూర్య రుద్రంగి**



జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక కళా కారుల బృందంచే వాహనదారులు తమ వాహనాలపై ఉన్న బకాయిలు చెల్లించాలని రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల గ్రామంలో కళా ప్రద ర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు త్రైమాషిక గడువులోపు వాహ నాలపై ఉన్న బకాయిలు 50% పెనాల్టీతో చెల్లించవచ్చునని తెలిపారు. గడువులోపు చెల్లించని వాహనదారులు తనిఖీల్లో పట్టుబడితే 200% అధిక పెనాల్టీ విధించడం జరుగుతుందన్నారు. బకాయిలు ఉన్న వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రవాణా శాఖకు సహకరించాలని కోరారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కారులు నడిపేవారు సీట్ బెల్ట్ ను తప్ప కుండా పెట్టుకోవాలన్నారు. వాహనదారులు సకాలంలో టాక్సీ, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ చేయించాలని ఆటపాటల ద్వారా కళా ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక కళా ప్రదర్శన సారథి పోత్తూరి రాజు కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సివిల్ కోర్టుల ఇంజక్షన్ ఉత్తర్వులను దిక్కరిస్తూ, న్యాయవాదులపై, కక్షి దారులపై అక్రమ కేసులను బనయిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ ల తీరు పైన నిరసన వ్యకం చేస్తూ సిరిసిల్ల, వేములవాడ న్యాయవాదులు గత 15 రోజులుగా కోర్టు విధులు బహిష్కరించారు. ప్రభుత్వ నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో నేటి నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీసుల వైఖరిని నిరసిస్తూ జిల్లా కోర్టు ముందు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల బార్ అధ్యక్షులు దోర్నాల సంజీవ రెడ్డి,వేములవాడ బార్ అధ్యక్షులు గుడిసె సదా నందం మాట్లాడుతూ కక్షి దారుల హక్కులు కాపాడేందుకు కక్షి దారులకు కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ ఇప్పిస్తే ఆ ఆర్డర్ ను బేకతరు చేస్తూ కక్షి దరుల పై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.పౌరుల హక్కు ల రక్షణ న్యాయ వాదుల బాధ్యత అని అన్నారు.ఇప్పటికైనా పోలీసులు తమ వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో న్యాయ వాదులు బొంపెల్లి రవీందర్,వెంకటి,కటకం జనార్ధన్,గుండెల్లి శశాంక్,కంసాని రాజేష్, సుష్మ పాల్గొన్నారు. ఈదీక్షలలో సీనియర్ న్యాయవాదులు ఉమా శంకర్, వసంతం, నాగుల సత్యనారాయణ,ధర్మేందర్,కోడం భాస్కర్,సురేష్, రమాకాంతారావు,గోవింద్భాస్కర్,తిరుమల్‌రావు,వేణు,శ్రీనివాస్‌పాల్గొ న్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



మధ్యాహ్న భోజన పథకాన్ని,హరే రామ,హరే కృష్ణ ఫౌండేషన్ కు అప్ప గించే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.రాజన్న సిరి సిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వ ర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, పెండింగ్ కోడిగుడ్ల బిల్లులు,పెరిగిన వేతనాలు, ఉద్యో గ భద్రత,ప్రమాద బీమా సౌకర్యం,ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల వరకు బ్యాంకు రుణాలను,వంట సామాగ్రి ప్రభుత్వం ఉచితంగా అందిం చాలని డిమాండ్ చేశారు.కార్మికులకు ఆరోగ్య హెల్త్ కార్డులు,డ్రెస్ కోడ్, మధ్యాహ్న భోజన కార్మికులకు ఐదు లక్షల వరకు వైద్య సహాయ ఖర్చు, మరియు ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పి వాగ్దానం ఇవ్వడం జరిగిందనీ,ఇచ్చిన హామీని విస్మరిం చకుండా వెంటనే కార్మికులకు రావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించి, అధికా రుల వేధింపులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి,సిఐటియు జిల్లా కార్యదర్శి, కోడం రమణ,మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, సిఐటి జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్, మధ్యాహ్న భోజన కార్మికులు బొంగోని అశోక్,నరసయ్య,యశోద రెడ్డి,నరసవ్వ, రాధా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం కు విశేష స్పందన

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం స్తంభం పల్లిలో సూర్య నర్సింగ్ హోమ్ కరీం నగర్ వారు మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది మాజీ సర్పంచ,తాజా మాజీ సర్పంచుల జేఏసి జిల్లా అధ్యక్షులు అక్కనపల్లి జ్యోతి కరుణాకర్‌ల ఆధ్వ ర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా దాదాపు 150 నుండి 200 లోపు రోగులు వివిధ పరీక్షలు చేయించుకోగాసూర్య నర్సింగ్ హోమ్ కరీంనగర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి డాక్టర్స్ బృందంతో అన్ని రకాల జబ్బులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కెనపెల్లి జ్యోతికరుణాకర్, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, కార్యదర్శి మౌనిక, వార్డ్ మెంబర్లు యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇట్టి అవకా శాన్ని మా గ్రామానికి కల్పించినటువంటి సూర్య నర్సింగ్ హోమ్ హాస్పిటల్ వారికి డాక్టర్ యువి విష్ణువర్ధన్ రెడ్డి కి గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు కలిపినట్లు వారు తెలిపారు

## మహిళల భద్రత కోసమే షీ టీమ్స్ ఏర్పాటు

**సూర్య మంథని**



మహిళల భద్రత కోసమే షి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ ఇన్చార్జ్ ఎస్ఐ మల్లన్న అన్నారు. మంథని లోని గర్ల్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు భద్రత, ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళల్ను, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ ఆప్ లకు గురవుతున్నారని వాటి జోలికి పోకుండా ఉండాలని అన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహలత ,సురేష్ తో పాటు మంథని పోలీసు సిబ్బంది, విద్యార్థులు ,కాలేజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియాలో డైరెక్టర్ పర్యటన

**సూర్య సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా ను మంగళవారం డైరెక్టర్ ఆపరేషన్స్ & పా ఎన్ వి కే శ్రీనివాస్, ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణతో కలిసి సంధర్శించారు. వారు ముందుగా ఓసీపీ-3 గనిలోనికి దిగి పని స్థలాలను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తిని, వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాపై సమీక్షించారు. గనికి కేటాయించిన రోజు వారి నిర్దేశిత లక్ష్యలను సాధించాలని, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి కృషి చేయా లని అధికారులకు డైరెక్టర్ ఆపరేషన్స్ & పా ఎన్ వి కే శ్రీనివాస్ సూచిం చారు.అనంతరం వారు జీడికె-7 ఎల్ఇపి గనిని సంధర్శించి సాండ్ స్టొవ్వింగ్ కు సంభంధించిన బంకర్, మెటీరీయల్ ను పరిశీలించారు. వారి వెంట ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ ,ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి సుంకర.మధుసుధన్, ఎస్ఓ టు జీఎం నాళం.వెంకటేశ్వర్ రావ్, సర్వే అధికారి నర్సింగరావు, నీలేష్ మహేంద్, ఏరియా సెక్యూరిటీ అధికారి ఎండీ.షరీఫ్ మహమ్మద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజారాంపల్లి కేంద్రంగా పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా ?

## - సేకరించిన బియ్యంతో రీ సైక్లింగ్ దందా .? - చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు ?

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండల వ్యాప్తంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా మూడు పువ్వులు..ఆరు కాయలుగా కొనసాగుతోంది.ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామం కేంద్రంగా అక్రమ రేషన్ బియ్యం దందా సాగుతున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.ఆటోలలో, రేషన్ బియ్యం పంపిణీ చేసే సమయంలో ఇంటింటి కి తిరుగుతూ 12 రూపాయలకు కిలో చొప్పున బియ్యాన్ని సేకరించి రాజారాం పల్లి కేంద్రంగా నిల్వ చేసి రాత్రి కిరాత్రి బోలేరో , డిసిఎం వ్యాన్ లతో ముందుగానే ఒప్పందం చేసుకున్న రీ సైక్లింగ్ చేసే రైస్మిల్లులు లకు తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బియ్యం సేకరణ కు ప్రత్యేక ముఠాలు రేషన్‌బియ్యం సేకరణకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ముఠాలు పని చేస్తున్నాయి. చైన్‌సిస్టంలా పని చేస్తూ ఒకరి






నుంచి ఒకరు ప్రజల నుంచి బియ్యం సేకరిస్తు న్నారు. ముఖ్యంగా ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా పంపిణి చెసే సమయంలో ఎక్కువగా సేకరిస్తున్నారు.వాటిని పెద్దమొత్తంలో కిలో కు 10 నుండి 15 వరకు ధర నిర్ణయించి సేకరించిన బియ్యాన్ని నిల్వ కేంద్రానికి తరలిస్తారు.

**రవాణా ఇలా..**

ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని తినేందుకు చాలా మంది ఇష్టపడటం లేదు. వీటిని వదిలి బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం కొంటున్నారు. ఇంట్లో దొడ్డ బియ్యం తినడం లేదని మరికొంత మంది పిడిఎఫ్ బియ్యాన్ని విక్రయిస్తున్నారు. కోసుగోలు చేసిన బియ్యాన్ని రాత్రి వేళల్లో మిల్లులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికే ఉమ్మడి మండల వ్యాప్తంగా అధికారుల తనిఖీల్లో కొన్ని రైస్ మిల్లులో నిల్వలు దొరకడం గమనార్హం. చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని రీ సైక్లింగ్ కు తరలిస్తున్న అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.వారి మూలాల్లోకి మాత్రం వెళ్లడం లేదు. పట్టుబడిన వ్యక్తులు ఎక్కడినుంచి వాటిని సేకరించారు. ఎన్ని నెలల నుంచి వ్యాపారం సాగుతోంది. తదితర అంశాలపై లోతుగా దర్యాప్తు జరపాలని అక్రమ దారులపై కేసులు నమోదు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు బియ్యం అక్రమ రవాణాపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ప్రతి ఒక్కరు జాతీయ జెండా ఎగురవేయాలి

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజూరాబాద్ రూరల్**

భారతీయులైన ప్రతి ఒక్కరూ జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో తపాలా శాఖ అధికారులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి జాతీయ పతాకాన్ని అందజేశారు. కేంద్ర మంత్రి శకావత్ లేఖను ఆయనకు అందజేశారు. అనంతరం పెద్దపల్లి తపాలా శాఖ సూపరిండెంట్ పసునూరి ప్రభాకర్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15 వరకు ప్రతి ఒక్కరు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అన్నారు. ప్రతి పోస్ట్ ఆఫీస్ లో 25 రూపాయలకు ఒక జాతీయ పతాకం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, నాయకులు ఇరుమల్ల సురేందర్ రెడ్డి, సంఘం ఐలయ్య, రమేష్, జమ్మికుంట ఇన్స్పెక్టర్ మోహన్, హుజూరాబాద్ పోస్ట్ మాస్టర్ అమర్నాథ్ రెడ్డి, డిపిఎం యు. మహేందర్, తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మున్సిపాలిటీ లో నిరుపేదల ఇండ్లు కూల్చివేత

## -నాయకులు మోసం చేశారంటూ కన్నీరు పెట్టుకున్న మహిళలు

## -ఎస్.టి.పి నిర్మాణానికి పేదల ఇండ్లే అడ్డుగా ఉన్నాయా!?

## -అసలు అక్కడ ఎంత భూమి ఉంది.. ఎంత భూమి అన్యాక్రాంతం అయింది..?

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని మల్యాపూర్ శివారులో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన భూమిలో ఇండ్లు లేని నిరుపేదలు దాదాపు రెండేళ్ల క్రితం ఒక్కో కుటుంబ 100 గజాల స్థలంలో నిర్మించుకున్న రేకుల షెడ్లను మంగళవారం ఉదయం మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిర్దాక్షిణ్యంగా జెసిబి లతో కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నివసిస్తున్న కొంతమంది నిరుపేదలు ఇండ్లు లేక ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందకపోవడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మల్యాపూర్ శివారులో అన్యాక్రాంతం అవుతున్న మున్సిపాలిటీకి సంబం ధించిన భూమిలో దాదాపు 350 కుటుంబాలు రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలైన అమృత్ నిధులతో పేదలు నిర్మించుకున్న స్థలంలో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్.టి.పి) నిర్మించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్న సమయంలో, ఎస్.టి.పి కి సంబంధించి పది ఎకరాల్లో నిర్మాణం చేపట్టేందుకు వీలు ఉన్నప్పటికీ పేదలు నిర్మించుకున్న ఇండ్లను అధికారులు టార్గెట్ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. మొత్తం ఇక్కడ నిరుపేదలు 350 రేకుల షెడ్లను ఏర్పాటు చేసుకొని నివాసముంటుండగా, అధికారులు తమకు 350 ఇండ్లల్లో నుండి 140 ఇండ్లు కావాలంటూ ఒత్తిడి తీసుకురావడంతో చివరకు సిపిఎం పార్టీ సైతం అధికారుల ఒత్తిడికి తలొగ్గాల్సి వచ్చింది. ఇక్కడ నష్టపోతున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రాధాన్యత నిస్తామంటూ అధికార పార్టీ నాయకులు హామీ ఇవ్వడంతో ఆందోళనకు సిద్ధమైన నిరుపేదలు శాంతించారు. కానీ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో చేసిన మోసం మళ్లీ పునరావృతం అయితే తమకు ఎవరు న్యాయం చేస్తారంటూ కొంతమంది బాధితులు ప్రశ్నించడం కనిపించింది. బాధిత మహిళలు కన్నీరు పెట్టుకుంటూ తాము అప్పులు చేసి ఇక్కడ 100 గజాల స్థలంలో రేకుల షెడ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఇప్పుడు నిర్దాక్షిణ్యంగా



అధికారులు ఆ నిర్మాణాన్ని కూల్చివేస్తే తాము ఎక్కడ తలదాచుకోవాలంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు నిరుపేదలు లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయడమే కాకుండా, అభివృద్ధి పేరిట దాదాపు రూ.30 వేల వరకు ఖర్చుయినట్లు బాధితులు వెల్లడించారు. మున్సిపల్ అధికారులు తాము ఇక్కడ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న సమయంలో అడ్డుకొని ఉంటే ఇప్పుడు తాము ఆర్థికంగా నష్టపోయి ఉండేవారిమి కాదని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిన నాయకులు సైతం వారికి ఓట్లు వేస్తే ఇండ్ల పట్టాలు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారే గాని, ఏ నాయకుడు కూడా ఇది మున్సిపాలిటీ స్థలం, ఇక్కడి నుంచి తమకు చెప్పలేదని బోరున విలపించారు. రాజకీయ పార్టీలు ఏవైనా నాయకులు సైతం తమను తప్పుదోవ పట్టించాలని, ఇప్పుడు మళ్లీ కొత్తగా ఇందిరమ్మ పథకంలో ప్రభుత్వమే ఇల్లు కట్టిస్తుందంటూ మంచి మాటలు చెప్పడం ప్రస్తుతానికి సంతోషంగా అనిపించినా, భవిష్యత్తులో మా పరిస్థితి ఏంటో అర్థం కాకుండా ఉందంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేయడం కనిపించింది. రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ దగ్గరుండి ఇంటి నిర్మాణాలను సిబ్బందితో తొలగించగా, అధికారులు, నాయకులు ఇచ్చిన హామీలతో బాధితులు సైతం రేకుల షెడ్ ల తొలగింపుకు సహకరించారు. అసలు మల్యాపూర్ శివారులో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన భూమి ఎన్ని ఎకరాల్లో ఉంది, అందులో ఎస్.టి.పి నిర్మాణానికి ఎంత భూమి అవసరం ఉంటుంది, ఏంత భూమిని ఇప్పటివరకు అన్యాక్రాంతం అయింది అనే విషయాలను తెలుసుకునేందుకు ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను ఫోన్ లో సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.





## ప్రజా రంజక పరిపాలనే

# ప్రభుత్వ ధ్యేయం

## - రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రజారంజక పరిపాలన ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ రూ 38 లక్షల 47వేల విలువగల చెక్కులను 148 మందికి, కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా రూ 17,00,272 లక్షల విలువగల చెక్కులను 17 మందికి స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆరుగులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఇప్పటివరకు రైతులకు రూ 1,50,000 లోపు రుణాలు మాఫీ చేశామన్నారు. ఆగస్టు 15 న రూ 2 లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు రుణమాఫీ చేశామన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు వానాకాలం పంట నుండి కింటల్ కు రూ 500 రూపాయల బోనస్ చెల్లిస్తామన్నారు.ఈ ప్రాంత రైతుల చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వం సర్వే జరిపిస్తుందన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశంలో నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టి చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తామన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని చూసి జీర్ణించు కోలేక ప్రతిపక్ష నాయకులు రైతు రుణమాఫీ పై అసత్యపు ప్రచారాలు చేస్తు పబ్బం గడుపుతున్నారన్నారు. ఎన్నికలు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఆరోగ్యశ్రీ వర్తించని నిరుపేదలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంల పనిచేస్తుందన్నారు. ముందుగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో స్వచ్ఛదనం- పచ్చదనం మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అధికారులతో, ప్రజాప్రతినిధులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వన సంరక్షణ ను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శంకర్, ఎంపీడీవో రామ్మోహన చారి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య యాదవ్ నాయకులు తులా మనోహర్ రావు, ఈద సత్యనారాయణ రెడ్డి, బంగారు రమేష్, అల్లం దేవేందర్, పొన్నమనేని దేవేందర్ రావు, రావి సదానందం, ఎండి మునీర్, పులి ఇంద్రకరణ్ రెడ్డి, ఎండి సజ్జు, పాచాల సదానందం, ఒరుగంటి కొమురయ్య గౌడ్, మాదాసు సతీష్, అరెల్లి రమేష్, పోట్యాలమొండయ్య,సబ్బని రాజమల్లు, రవి,ఓదెలు, మధు,రమేష్,కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# బదిలీలు సహజం... ఎక్కడికి వెళ్లినా సంస్థకు పేరు తేవాలి

## -జీఎం లు నరేంద్ర,కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగము అన్న తర్వాత బదిలీలు సహజం మనము ఎక్కడికి వెళ్ళినా సింగరేణి సంస్థ పేరును నిలపాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సెంటినరీ కాలనీ జీ.ఎం. కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆర్జీ-3 ఏరియాలో ఏరియా సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఇనుగాల.లక్ష్మీ నారాయణ, ఆర్.జి -1 ఏరియాలోని ఎం.వి.టి.సి.కి, పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ముప్పిడి రవీందర్ రెడ్డి ఆర్.జి-1 ఏరియాలోని పర్సనల్ విభాగంకు బదిలీపై వెళుతున్న సందర్భంగా వీరిని జీఎంల తో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ



సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ ఏరియా సెక్యూరిటి అధికారిగా ఏరియాలో సంస్థకు సంబంధించిన ఆస్తులను పరిరక్షించడంలో, వివిధ గనుల విస్తరణకు సంబంధించి భూసేకరణలో లక్ష్మీనారాయణ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. అదేవిధంగా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి అందించిన సేవలను కొనియాడుతూ, ఏరియాలోని వివిధ గనుల, విభాగాల ఉద్యోగుల జీతభత్యాలు సకాలంలో చెల్లించడం, ఏరియా పారిశ్రామిక సంబంధాలను మెరుగుపరచడం, ఇటీవలి కాలంలో గుర్తింపు సంఘం ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో పర్సనల్ విభాగాధిపతిగా వారి సేవలు అభినందనీయమని అన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని, ముందుందు వారి వృత్తులలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం లు గుంజపడుగు.రఘుపతి,బండి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారి చిట్టా.వెంకటరమణ, అధికారులు కాలేపు.చంద్ర శేఖర్, బానోత్.కర్ణ, కాశీ విశ్వేశ్వరరావు, బి.వి.సత్యనారాయణ, కనేవెన.ఐలయ్య,ఈమని నాగేశ్వర రావు, కోల శ్రీనివాస్, పెద్దడ.రాజేంద్ర ప్రసాద్, గుర్రం శ్రీహరి,వడ్లకొండ సునీల్ ప్రసాద్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## హిందువుల పై దాడులకు నిరసనగా గ్రామస్తుల ర్యాలీ

**సూర్య, రాయికల్**

బంగ్లాదేశ్ లో జరుగుతున్న హిందువులపై దాడులను నిరసిస్తూ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో పార్టీలకు అతీతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా ర్యాలీగా ఊరంతా తిరుగుతూ,నినాదాలతో ప్రతి ఒక్కరికి బంగ్లాద్దేశ్ లో జరుగుతున్న మారణ హెూమాన్ని వివరించారు. విదేశాల్లో కేవలం హిందువుల పైన మాత్రమే దాడులు చేయటం అమానుషమని,ఇలాంటి విషయాలపై ప్రభుత్వాలు తప్పక చర్యలు తీసుకుని ఇతర మతస్తుల చేతులలో హిందువులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.కేవలం భారతదేశంలోనే ఏ మతస్తుడైన స్వేచ్ఛగా జీవించే వాతావరణం ఉంటుందని, మిగతా దేశాలలో కూడా ఇదే వాతావరణం వచ్చే వరకు హిందువులందరూ పోరాటం చేయాలనీ తెలిపారు.హిందువులు ఐక్యతగా ఉండి మనుషలలోని కలుపు మొక్కలని తీసివేయాలని,తద్వారా ప్రపంచ శాంతిని తీసుకువచ్చే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరారు. ఏ మతమైనా ఇతరుల హింసని ప్రేరేపించదని,కొంతమంది మూరు?ల స్వలాభం కోసం యువకులను వారి మాయలో వేసుకుని వీరికి చెడు వ్యసనాలను అలవాటు చేస్తూ వారు కోరుకున్న చెడు లక్ష్య సాధన కోసం హిందువులపై దాడులు చేస్తున్నారని అన్నారు.ఇలాంటి వారిపై ప్రతి ఒక్క హిందువు గళం విప్పి పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,యువజన సంఘాలు పాల్గొన్నారు.

## భీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

### - కార్మిక శాఖ అధికారిని చందన

**సూర్య, హుజురాబాద్**



ఈ శ్రమ్ కార్డు కలిగి ఉండి ప్రమాదవశాత్తు మృతిచెందిన వారి కుటుంబ సభ్యులు, ప్రమాదవశాత్తు అంగవైకల్యానికి గురైన కార్మికులు ఈ శ్రమ్ కార్డు భీమా సౌకర్యాన్ని పొందాలని హుజురాబాద్ కార్మిక శాఖ సహాయ అధికారిని ఎల్. చందన అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ హుజురాబాద్ పరిధిలోని ఈ శ్రమ్ కార్డు ఉండి లబ్ధి పొందే అవకాశం ఉన్న వారు తమ దరఖాస్తులను ఈనెల 25వ తేదీలోగా సమర్పించాలని ఆమె కోరారు. దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 31 అయినప్పటికీ ఈ దరఖాస్తులను అన్ని కరీంనగర్ లో సమర్పించడానికి సమయం కావాలని, అందుకే 25 లోగా లబ్ధిదారులు హుజురాబాద్ కార్యాలయంలో సమర్పించాలని ఆమె కోరారు. దరఖాస్తు ఫారాలు కార్యాలయంలో లభిస్తాయని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుని కుటుంబానికి 2 లక్షలు, ప్రమాదవశాత్తు అంగవైకల్యం కలిగిన కార్మికునికి లక్ష రూపాయలు భీమా వర్తిస్తుందని ఆమె తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తుకు డెత్ సర్టిఫికెట్, పోస్టుమార్టం రిపోర్టు, శవపంచనామ నివేదిక, నామిని ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్ బుక్, కార్మికుని ఈ శ్రమ్ కార్డు, కార్మికుని ఆధార్ కార్డులను రెండు సెట్స్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. ఈ విషయంపై సందేహాలను కార్యాలయంకు వచ్చి నివృత్తి చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

### హిందువులపై దాడికి నిరసనగా

## రాయికల్ బంద్ విజయవంతం

**సూర్య,రాయికల్**



బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా రాయికల్ పట్టణంలో హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన రాయికల్ పట్టణ బంద్ విజయవంతం అయింది. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను అరికట్టాలని,దాడుల్లో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నామని మండల వర్తక వ్యాపారం సంఘ నాయకులు పేర్కొన్నారు.హిందువుల పై దాడికి నిరసనగా స్వచ్ఛందంగా వ్యాపార వాణిజ్య సంస్థలు బంద్ పాటించడం జరిగినదని హిందూ ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక నాయకులు ఉదయం ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. హిందువుల పై దాడులను అరికట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు,యువకులు,హిందూ ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అధికారులను సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ నుండి బదిలీ అవుతున్న పర్సనల్ మేనేజర్ లు ముప్పిడి రవీందర్ రెడ్డి, కావూరి మారుతిలను టిబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి శాలువాలతో సత్కరించి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పింగిలి సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, కేశవరావు, వెంకట్ రెడ్డి, గండి శ్రీనివాస్, రాజశేఖర్, బొడ్డు వినయ్, సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక మంగళ గౌరీ వ్రతం

**సూర్య -కోరుట్ల**



పవిత్రమైన శ్రావణమాసమును పురస్కరించుకొని మంగళ వారం దుర్గా దేవాలయం (కాలేజ్ గ్రౌండ్ )లో సామూహిక మంగళగౌరి వ్రతంకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ ,పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ ,వినయ్ శర్మ ,శుక్లా జీ ,మహిళలు పాల్గొన్నారు .

## ఇబ్రహీంపట్నంలో బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశా లను సందర్శించడానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వస్తున్న సందర్భంగా ముందస్తు చర్యలు భాగంగా ఇబ్రహీంపట్నం మండలంకి చెందిన పలువురు బీజేవైఎం నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షులు బోడ నవీన్ మాట్లాడుతూ బీజేవైఎం ఏబీవీపీ పోరాటాల ఫలితంగానే బట్టి విక్రమార్క పర్యటన అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులని మంత్రిని కలవడానికి అవకాశం ఇవ్వాలని మా సూచనలు పరిగణలోకి తీసుకోవాలని కోరడమైనది. ఏది ఏమైనా ఇకనుంచి అయినా రాష్ట్రవ్యాప్తంగా విద్య వ్యవస్థ పై సమీక్ష జరగాలని ఇబ్రహీంపట్నం మండలం కి చెందిన బీజేవైఎం మండల అధ్యక్షులు బోడ నవీన్ బీజేవైఎం ఉపఅధ్యక్షులు పుస్తెమ్ మహేందర్ బీజేవైఎం ఉపఅధ్యక్షులు గంగుల మనోజ్, బీజేవైఎం నాయకులు తదితరులను ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా తమను పోలీసులు అరెస్టు చేయడాన్ని బీజేవైఎం నాయకులు ఖండించారు.

## ఢిల్లీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థికి ఆహ్వానం

**సూర్య, వీణవంక**





ఆగస్టు15న కొత్త ఢిల్లీలోని ఎర్రకో టలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలకు వీణవంక తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముకుల ప్రిన్సిపాల్ డా. వేణు గోపాల రెడ్డి, 10వ తరగతి విద్యార్థి బావు శ్రీశాంత్‌కు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానం అందింది. రాష్ట్రంలోని 543 పిఎం శ్రీ పాఠశాలల నుండి ఐదు గురు ఉపాధ్యాయులకు, ఐదుగురు విద్యార్థులకు ఈ అవకాశం దక్కింది. ఈ బృందానికి వేణుగోపాల రెడ్డి నాయ కత్వం వహించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఢిల్లీ పర్యటనలో వీరు 14వ తేదిన ఇండియా గేట్, నేషనల్ వార్ మెమోరియల్, ప్రధానమంత్రి సంగ్రహాలయ్‌ని సందర్శిస్తారు. 15వ తేదిన ఎర్రకోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరై సాయంత్రం కేంద్ర విద్యా శాఖ మంత్రితో జరిగే సమావేశంలో పాల్గొంటారు. 16వ తేదిన ఢిల్లీలోని వివిధ చారిత్రక ప్రదేశాలు సందర్శిస్తారు. ఈ సందర్భంగా వీరిని మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస చారి, సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన రావు అభినందించారు.



## ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

**సూర్య మెట్‌పల్లి టౌన్**

దేశ ప్రధాని మోడీ సూచన మేరకు భారతీయ జనతా పార్టీ పిలుపులో భాగంగా పట్టణ బీజేపీ శాఖ ఆద్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర ను కళాశాల విద్యార్థులతో కలిసి బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే దాము ఇంటి వద్ద ప్రారంభమైన ఈ యాత్ర పాత బస్టాండ్ వరకు సాగింది. హర్ ఘర్ తిరంగా లో భాగంగా ప్రతి ఒక్కరూ ఇంటి పై మూడు రంగుల జెండ ను ఎగరగేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు దొనికెళ్ళ నవీన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా, నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, ఇల్లెందుల కృష్ణమాచారి, గంప శ్రీనివాస్, తోకల సత్యనారాయణ, బీజేవైఎం పట్టణ కన్వీనర్ సుంకేటి విజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కలి కోట శ్రీకాంత్, ఓబీసీ ప్రెసిడెంట్ నూనె కాంతి కిరణ్, రమేష్ యాదవ్, భీమనాతి విజయ్, పాంపర్టీ ఆనంద్, మహిళా మోర్చా ప్రెసిడెంట్ పుల్ల సౌజన్య తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటి జెండా ఎగరవేయండి జాతీయ సమైక్యతను చాటండి

### - బిజెపి సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



ఇంటింటిపై మువ్వన్నెల జెండా ఎగురవెయ్యాలని, భారత జాతి సమైక్యతను చాటాలని బిజెపి సీనియర్ నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ కేంద్ర కార్యవర్గం పిలుపు మేరకు నిర్వహించిన హర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగిత్యాలలోని స్వర్గీయ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ పాలనలో భారతీయులు ఐక్యంగా ఉన్నారని, ప్రతి పౌరుడు దేశ సమైక్యతను కాపాడాలని, భావి తరాల కోసం దేశ భక్తి స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏ సి ఎస్ రాజు, సిపెల్లి రవీందర్, లింగాంపెట శ్రీనివాస్, అంకర్ సుధాకర్, చీటీ చంద్రశేఖర్ రావు, వీరబతిని అనిల్, బడే శంకర్, లక్ష్మ రెడ్డి, నవ్వోతు సురేష్, గజోజు సంతోష్, జిత్తవేని అరుణ్, బిట్టు , పరంధము, వికాస్ రావు, పదం మహేందర్, గట్టిపెల్లి జ్ఞానేష్వర్, ఎర్ర శ్రీను, నాగరాజు, భార్గవ్, పవన్, సంతోష్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో సేవా భావాన్ని పెంచేందుకే లయన్స్ క్లబ్ ఏర్పాటు

## - అధ్యక్షుడు లయన్ ముస్కు కర్ణాకర్ రెడ్డి

**సూర్య గొల్లపల్లి**




ప్రజల్లో సేవాభావాన్ని పెంచేందుకే లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో గొల్లపల్లి లయన్స్ క్లబ్ ఏర్పాటైన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ అనుమండ్ల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. లయన్స్ డిసిట్రక్ట్ గవర్నరు లయన్ నడిపెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు తమ వంతుగా మానవత్వాన్ని చాటుకుంటూ క్లబ్ కొత్త కమిటీ మరిన్ని సేవలు అందించనుందన్నారు. లయన్స్ వైస్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ సింహరాజు కోదండరాం నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం ప్రతిజ్ఞ చేయించి నూతన సభ్యులను సభకు పరిచయం చేశారు. లయన్ ప్రముఖులు వైస్ సెకండ్ డిస్టిక్ గవర్నర్ లయన్ మోర బద్రేశం, లయన్ శ్రీనివాసరావు, లయన్ ఆనంద్, రీజియన్ చైర్ పర్సన్ లయన్ తన్నీరు రాజేందర్, ప్రోగ్రాం చైర్ పర్సన్ కుంట మల్లారెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరై మాట్లాడారు. రీజియన్ చైర్ పర్సన్ తన్నీరు రాజేందర్ లయన్ ప్రముఖుల పర్యవేక్షణలో నూతన కమిటీ అధ్యక్షుడిగా లయన్ ముస్కు కర్ణాకర్ రెడ్డి, కార్యదర్శిగా లయన్ సాయిని నరహరి, కోశాధికారిగా లయన్ కంబార్కర్ అరుణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వివిధ విభాగాల చైర్మన్లుగా 12 మంది వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను , 7 మందిని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ గొల్లపెల్లి సర్వీస్ సెంటర్ ను లయన్ ప్రముఖులు ప్రారంభించారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ముస్కు కరుణాకర్ రెడ్డి రెండు నెలల సేవా కార్యా క్రమాలు ప్రకటించారు. ఇతర కార్యవర్గసభ్యులు అధ్యక్షులను అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించారు.

# విద్యార్థులు మూఢనమ్మకాలు వీడాలి

## భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్

**సూర్య ఇబ్రహీంపట్నం**



విద్యార్థులు మూఢనమ్మకాలు వీడాలి సైన్స్ తోనే సమాజాభివృద్ధి సాధ్యమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు స్పెషల్ ఆఫీసర్ రజిత అధ్యక్షతన మహిళల రక్షణ- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను ప్రజలు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణం బంద్ ప్రశాంతం

**సూర్య జగిత్యాల**



బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ దాడులలో మృతి చెందిన వారికి మద్దతుగా జగిత్యాల హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల పట్టణం బంద్ ప్రశాంతంగా కొనసాగింది. పట్టణంలోని హెూటల్లు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. విద్యా సంస్థలు, హెూటల్లు, ,షాపింగ్ సెంటర్లు, సినిమా థియేటర్లు, అందరూ స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నా రు. పట్టణంలోని వ్యాపార వాణిజ్య కేంద్రాలలో హిందు సంఘాలు కలియ తిరుగుతూ బందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రధాన కూడళ్లలో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య వేదిక నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి, ఏ సి ఎస్ రాజు, సిపెల్లీ రవీందర్, కిశోర్ సింగ్ ,నల్ల నారాయణ రెడ్డి ,బడే శంకర్ ,మదిశెట్టి మల్లేశం, బండారి మల్లికార్జున్ ,నరెందుల శ్రీనివాస్ ,జిత్తవేణి అరుణ్ కుమార్,గజోజు సంతోష్ ,బిట్టు ,పులి శ్రీధర్ ,నీలగిరి వికాస్ రావు ,మైలరపు భార్గవ్ ,పవన్ ,లక్మ రెడ్డి ,వేముల పోచమల్లు ,శేకర్ ,నవ్వోతు సురేష్ ,ఎర్ర శ్రీను,కట్ట విజయ్ ,శ్రీరాములు అశోక్ ,పదం మహేందర్ , బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్స్పోర్ట్ వాహనదారులు సకాలంలో పన్నులు చెల్లించండి

## - డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం

**సూర్య సిరిసిల్ల టౌన్**



వాహనదారులు పెండింగ్ లో ఉన్న బకాయిలను సకాలంలో చెల్లించాలని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం తెలిపారు.సిరిసిల్ల రోడ్డు రవాణా కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం మాట్లాడుతూ త్రైమాషిక పన్నులు సకాలంలో చెల్లించేలా వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని అన్నారు.వాహనదారులు సకాలంలో పనులు చెల్లించి రోడ్డు రవాణా అధికారులకు సహకరించాలని కోరారు.ఈ మధ్య రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు ప్రాక్టికల్ గా రోడ్డు సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు రవాణా కార్యాలయ అధికారులు, సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడితే శాఖ పరమైన చర్య తీసుకుంటామని అన్నారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్డీవో కార్యాలయం అనువైన ప్రదేశంలో లేక వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు.రవాణా శాఖ కార్యాలయం ఇరుకైన ప్రదేశంలో ఉండడం వల్ల చుట్టుపక్కల నివసించే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తనకు ఫిర్యాదులు వచ్చాయనీ,దీనికి తోడు గ్రౌండ్ కార్యాలయ సమీపంలో లేకపోవడంతో అధికారులు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయాన్ని అనువైన ప్రదేశానికి మార్చడమే ఈ సమస్యకు పరిష్కారం అని అన్నారు.త్వరలో సకల సౌకర్యాలు ఉన్న ప్రదేశానికి కార్యాలయానికి మారుస్తామని డిటిసి పురుషోత్తరావు తెలిపారు.వాహనదారులు ఫిట్నెస్ లేని వాహనాలను తూకానికి అమ్మే ముందు ఎంవిఐ అధికారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో డిటీఓ ఎం.లక్ష్మణ్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# డిప్యూటీ సీఎం ప్రోగ్రాంలో దొంగల చేతివాటం

**సూర్య మెట్‌పల్లి**

మెట్‌పల్లి మండలం పెద్దపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు మృతి చెందడంతో పాటు అస్వస్థతకు గురైన సంఘటనలో గురుకుల పర్యటనకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం రావడంతో డిప్యూటీ సీఎం ను కలిసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రావడంతో తోపులాట జరిగింది. ఇదే అదునుగా భావించిన జేబు దొంగలు తమ చేతులకు పని చెప్పారు. జేబులలో చేతులు పెడుతూ అందిన కాడికి దండుకున్నారు. ఇందులో కోరుట్ల పట్టణానికి చెందిన ఒక వ్యక్తివి 20 వేలు, మరో వ్యక్తివి 12 వేలు, మెట్‌పల్లి పట్టణం వెంకట్రావుపేట్ గ్రామ మాజీ సర్పంచ్ కు చెందిన పది వేల రూపాయలు దొంగతనానికి గురైనట్లు తెలుస్తోంది. మా అభిమాన నాయకుణ్ణి కలిసేందుకు వెళితే మా జేబులు గుల్ల అయ్యాయని బాధితులు లబోదిబోమంటున్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ 13 .1.500 విలువ గల చెక్కులను మంగ ళవారం చొప్పదండి ఎమ్మెల్యే సత్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్నమన్నారు అనంతరం ఎమ్మెల్యే సత్యం మండల పరిషత్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి తహసిల్దార్ మునిందర్ ఆర్ ఐ తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి బత్తిని శ్రీనివాస్ గౌడ్ నేరెళ్ల సతీష్ రెడ్డి శనిగరపు తిరుపతి దిండు ప్రవీణ్ కుమార్ ముత్యాల నర్సింహారెడ్డి వంశీ తాళ్ల హరినాథ్ మరాటి గంగారెడ్డి మర్రి లక్ష్మణ్ నక్క అనిల్ నల్లపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణ తన జీతంలో ఎంతో కొంత సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో మంగళవారం ఇటిక్యాల మోడల్ స్కూల్ వసతి గృహ విద్యార్థులకు దోమల నివారణ (ఆల్ అవుట్)పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా బారిన పడకుండా ఉండే చర్యలలో భాగంగా ఆల్ అవుట్ లు అందజేసినట్లు ఆయన తెలిపారు. కాగా లక్ష్మీనారాయణను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి,రజిత,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరలు పాల్గొన్నారు.

# మహిళా శక్తి పాడి గేదెల పెంపకంపై శిక్షణ తరగతులు

**సూర్య జగిత్యాల**



ఐకేపీ మహిళ సంఘాల సభ్యలకు మహిళా శక్తి పాడి పశువుల పెంపకం, నాటు కోళ్ల పెంపకం పై మండల పశు వైద్య అధికారులు డా.నరేష్ రెడ్డి,డా. హిమాజ శిక్షణ తరగతులు నిర్వహించారు. జగిత్యాల రూరల్ మండల ఐకేపీ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మహిళ సంఘాల సభ్యులకు పాడి గేదెల పెంపకం, సాకే విధానం, గడ్డి, దాన, ఆరోగ్య విషయాలు,షేడ్ల ఏర్పాటు, మందులు, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గేదెలు, కోళ్ల పెంపకం కోసం ఐకేపీ ద్వారా బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి,వ్యక్తిగత రుణాలను అందించడం జరుగుతుందని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏపియం వి.గంగాధర్ అన్నారు. ఈ సమావేశంలో సిసిలు పి గంగారాం, బి.రవీందర్,బి.శ్రీనివాస్, బి.మరియా,అర్బన్ మండల అధ్యక్షురాలు గంగ భవాని,రూరల్ మండల ఉపాధ్యాక్షురాలు సునీత, పలువురు వివోఏలు,రైతులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు వరం,కళ్యాణ లక్ష్మి పథకం

## కళ్యాణ లక్ష్మి ,సహాయనిధి చెక్కులు పంపిణీ

**సూర్య ఎండపల్లి**



ఉమ్మడి మండలానికి సంబందించిన వివిధ పథకాల లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి అలాగే కళ్యాణ లక్ష్మీ చెక్కులు లబ్దిదారులకు ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, తహశీల్దార్ రవికాంత్ ఆధ్వర్యంలో ఎండ పల్లి మండల వ్యాప్తంగా 56 లక్షల 76000 విలువ గల చెక్కులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పీసీసీ కార్యవర్గ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,కాంగ్రెస్ నేతలు మద్దుల గోపాల్ రెడ్డి మండల నేతలు గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, రమేష్ పుదురి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్,కాంగ్రెస్ నాయకులు గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూసారపు భూమయ్య గౌడ్,గోనె సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం లోని సింగా రావుపెట్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు. గ్రామంలో హనుమాన్ దేవాలయానికి టిటిడి నుండి 10 లక్షలు మంజూరు కాగా నూతనంగా నిర్మించబోయే భజన మందిరం పనుల గురించి స్థలం పరిశీ లించారు. భజన మందిరం నిర్మాణ పనులను సరిత గతిన పూర్తి చేసేందు కు కృషి చేయాలని స్థానిక నాయకులకు సూచించారు. వీరివెంట మున్సిప ల్ చైర్మన్ మోర హనుమండ్లు,నాయకులు రాంచందర్ రావు,కోల శ్రీనివాస్,అచ్యుత్ రావు,గన్నె రాజీ రెడ్డి, రవి,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం కృషి చేసిన కేసీఆర్

## - ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు పోరాడుతాం - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పేదల సంక్షేమం కోసం కృషి చేసిన పేదల పెన్నిది మాజీ మంత్రి కేసీఆర్ అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలంలోని చెల్పూర్, ఇందిరా నగర్, రాజపల్లి, రాంపూర్, రంగాపూర్, పోతిరెడ్డిపేట, సిర్సపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇంటింటికి వెళ్లి నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బిడ్డల పెళ్లిళ్ల కోసం ఉన్నతంగా ఆలోచించి మహెూత్తరమైన కల్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకుచ్చి ప్రతి పేద ఇంటి మేనమామ అయ్యాడని అన్నారు. అలాగే కేసిఆర్ కిట్, దళిత బంధు, రైతుబంధు, రుణమాఫీ, వృద్ధాప్య పింఛన్ల పెంపు, వికలాంగుల పెన్షన్ల



పెంపు లాంటి ఎన్నో పథకాలు కేసీఆర్ తీసుకువచ్చారని అన్నారు. పేదవాళ్లకు తాగునీరు అందించాలనే సంకల్పంతో మిషన్ భగీరథ చేపట్టారని, రైతుల కళ్ళల్లో ఆనందం చూసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల కరెంటు అందించిన ఘనత కూడా కేసీఆర్ దే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వాగ్దానం చేసినట్లుగా కళ్యాణ లక్ష్మీ పథకం కింద లక్ష 116 లతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని, వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. డిసెంబర్ 9 తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన సతీమణి శాలిని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, గందె శ్రీనివాస్, తక్కలపల్లి రాజేశ్వర రావు, మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ రావు, హుజురాబాద్ మాజీ ఎంపీపీ రాణి, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, రవీందర్ రావు, వివిధ గ్రామాల మాజీ సర్పం చులు, కౌన్సిలర్ అపరాధ ముత్యం రాజు, అధికారులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ఘోర రోడ్డు ప్రమాదం...

### - ఇద్దరు యువకుల పరిస్థితి విషమం..108 అంబులెన్సులో ఆసుపత్రికి తరలింపు

**సూర్య, గంభీరావుపేట**





గంభీరావుపేట మండల కేంద్రంలోని పంతులు తోట సమీపాన మంగళ వారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్ర గాయా లయ్యాయి. హెల్మెట్ లేకపోవడంతో ఇద్దరు యువకుల తలలకు బలమైన గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. ప్రమాదానికి గురైన నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన నవీన్ (27)మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన యువకులను 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు సత్తు రవీందర్, పద్మజ, పరమేశ్వరి, పోకల కిరణ్ లను ప్రధానోపాధ్యాయురాలు సుమలత, గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అరుణ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ తాళ్లపల్లి మంగ,తాళ్లపల్లి ప్రభాకర్,మామిడిపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఉమ ,ఉపాధ్యాయులు హిమ,కవిత,శారద, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియా ఉత్తమ ఉద్యోగులు ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి సంస్థ అన్ని ఏరియాల నుండి ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానిస్తుంది. దీనిలో భాగంగా ఆర్జీ -2 ఏరియా నుండి ఒకరు ఉత్తమ ఉద్యోగిని కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు జరిగే (పధాన వేడుకలలో సంస్థ సి&ఎండి శ్రీ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ చేతుల మీదుగా బహుమతులను అందుకో నున్నారు. అదే విధముగా ఆర్జీ-2 ఏరియాలోని సిఇఆర్ క్లబ్ నందు నిర్వహించే స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ చేతులమీదుగా ఎంపిక చేసిన ఉత్తమ ఉద్యోగులను సన్మానించడం జరుగుతుంది.ఉత్తమ ఉద్యోగులు అయిరెడ్డి సంపత్ రెడ్డి, (ఫిట్టర్, ఓసిపి-3), జల్లి వెంకటేష్, (ఫోర్మెన్, ఓసీపీ-3),కూ చిపూడి రాంబాబు,(ర్యామ్ కార్ /షటిల్ కార్, ఆపరేటర్, వకిల్ పల్లి మైన్), మేడగొని బుచ్చిరాజం,(టెండల్ సూపర్వైజర్, వకిల్ పల్లి మైన్), సంకే రాజయ్య, కన్వేయర్ ఆపరేటర్, సిహెచ్ పీ,ఓసీపీ-3), ఆర్జీ2 ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగిగా కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు జరిగే ప్రదాన వేడుకలలో సల్ల బిక్షపతి,(ఇపి ఆపరేటర్, ఓసీపీ-3) పాల్గొంటారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల గ్రామానికి చెందిన అనుముల రాజేశం గత కొద్దిరోజులు క్రితం గుండె పోటుతో మృతి చెందగా,మంగళవారం బాధిత కుటుంబానికి లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు, 25 కేజీ రైస్ బ్యాగ్, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ షేక్ ,అశోక్,సాత్విక్ రెడ్డి, లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బానోవత్ నరేష్ నాయక్, ఈశ్లవత్ రాజు ,బాబోత్ అరుణ్, దాదే భాస్కర్,గుండ వెంకటేష్, గొల్లపెల్లి సాయి , వడ్డునాల శ్రీజన్,గండి నరేష్,గంగారాం నాగరాజ్, వడ్డేపల్లి మధు,నల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ అప్రోచ్ రాడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మండలంలోని నీరు కుల, గట్టెపల్లి గ్రామాలలో నూత నంగా ఏర్పాటు చేయబోయే ఇసుక రీచ్ లకు అవసరమైన అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం సుల్తానాబాద్ మండలంలో విస్తృ తంగా పర్యటించిన కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలు, నూతన ఇసుక రీచ్, తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. నీరుకుల్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తరగతి గదులు, పాఠశాల ప్రాంగణం రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. గట్టేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారికి నాణ్యమైన ఆహారం అందించాలని కలెక్టర్ సూచించారు. నీరుకుల, గట్టెపల్లి గ్రామాలలో నూతన రోడ్లకు ఇరువైపులా ఎత్తైన మొక్కలతో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం సుల్తానాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పెండింగ్ దరఖాస్తుల వివరాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు పంచాయ తీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సచిన్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## బదిలీలు చేపట్టాలని నిరసన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మండలంలోని మల్యాల ఆదర్శ పాఠశాల లో ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులందరు భోజన సమయంలో తమ బదిలీలు వెంటనే చేపట్టాలని నిరసన వ్యక్త్యం చెపారు. గత పదకొండు సంవత్సరాలుగా స్థాన చలనం లేకుండా ఒకే చోట పని చేస్తూ తాము మనస్థాపానికి గురవుతున్నామని, తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నామని వారు తమ బాధను వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.010 పద్దు కింద జీతాలు చెల్లంచాలని, కారుణ్య నియమాకాలు చేపట్టాలని తమ డిమాండ్లను తెలయజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జై శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ ఎండి. షాదుల్, ఉపాధ్యాయులు రమేష్, సుజాత, ప్రసాద్, కుటుంబరావు, చంద్ర మోహన్, సుమలత, సునీత, కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రషింగ్ సిసన్ లో చెరకు నాటించాలి

### - ఉప ముఖ్యమంత్రి బట్టికి విజ్ఞప్తి చేసిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యంపేట నిజం చెక్కెర కర్మాగారాన్ని వచ్చే క్రషింగ్ సీజన్లో గాను గాడించడానికి సిద్ధం కావాలంటే చక్కెర ఫ్యాక్టరీ పరిధిలో తక్షణం చెరుకు నాటించాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుజువ్వాడి కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. కోరుట్ల నియోజకవర్గం పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను మంగళవారం కలిసివినతి పత్రాన్ని జువ్వాడి కృష్ణారావు అందజేశారు. ఈ మేరకు అధికారుల్ని పురమాయించి ఫ్యాక్టరీ పరిధిలోని రైతులకు అవగాహన కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి లాభాలలో కాంట్రాక్టు కార్మికులకు వాటా ఇవ్వాలి

### -జీఎంలకు వినతి పత్రాలు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**





సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తు ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు, ఏ.ఎల్.పీ జీఎం కొప్పుల.వెంకటేశ్వర్లకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతి పత్రం అందచేశారు. సింగరేణిలో అతి తక్కువ వేతనాలు తీసుకుంటూ శ్రమదోపిడికి గురి అవుతున్న కాంట్రాక్ట్ కార్మికులు, సింగరేణి ఉత్పత్తిలో కూడా భాగస్వాములు అవుతున్నారని ఆయన అన్నారు. వీరికి ఉత్పత్తి లో వచ్చే లాభాలలో, వీరికి వాటా ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, అశోక్, రమేష్, రవి, రాజయ్య, సంఘర్ష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కూర సతీష్ నేత్రదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కూర సతీష్ మృతిచెందగా ఆయన కళ్ళు సజీవంగా ఉన్నాయి కరీంనగర్ లోని ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం రాత్రి 8 చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. తమ్ముడు కూర సతీష్ భౌతికంగా తమ మధ్య లేకున్నా, తన కండ్లు చూపు లేని వారికి దానం చేయాలని అన్న నాగరాజు సంకల్పించి, సదాశవ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ రామగిరి వారిని సంప్రదించడం జరిగింది. వారి సహకారంతో నేత్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి , టెక్నీషియన్ లు, కుటుంబ సభ్యులు, కూర రుక్కమ్మ, కూర లింగయ్య,కూర నాగరాజు, తోట శంకర్,బర్ల ప్రవీణ్, రేండ్ల సతీష్, దోనేటి లక్ష్మీనారాయణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనల ప్రకారం జరగాలి

### -తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ డిమాండ్

**సూర్య-పెద్దపెల్లి టౌన్**

జిల్లాలో గత జూలైలో చేసిన ఉపాధ్యాయుల సర్దుబాటులో అనేక అవకతవకలు జరిగాయని, వాటిని వెంటనే సవరించాలని సోమవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు కాంపల్లి లక్ష్మణ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత జులైలో జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటులో మంథని, ఓదెల, పాలకుర్తి, అంతర్గాం, రామగుండం మొదల గు మండలాలలో కొందరు ఉపాధ్యాయులను జీవో నెంబర్ 11 మరియు 25 కు విరుద్ధంగా సర్దుబాటు చేశారని దానిని వెంటనే సవరించి రెండో జాబితా విడుదల చేసి విద్యాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా విద్యాధికారిని కోరారు.

## సి అండ్ ఎండి కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్టర్ లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సి&ఎండి బలరాం నాయక్ కి కాంట్రాక్టర్ల సమస్యలపై ఆర్జీ-3 ఏరియాకి సంబంధించిన కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడుతూ ఆర్జీ-3 కాంట్రాక్టర్స్ తాము ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కాంట్రాక్ట్ కార్మికుడు డ్యూటీకి రాకపోతే ఆ పెనాల్టీని, కాంట్రాక్టర్ బిల్లు నుండి రికవరీ చేసే విధానం రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా సివిల్ వర్క్స్ సంబంధించిన ఎస్.ఆర్ 2021-22 రిలీజ్ చేసి ఇప్పటికీ మూడు సంవత్సరాలు అయ్యిందని, సంవత్సరానికి ఒక్కసారి చొప్పున ఎస్.ఆర్ రిలీజ్ చేయగలరని వినతి పత్రంలో పేర్కొన్నామన్నారు. పై సమస్యలపై సింగరేణి సి&ఎండి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంట్రాక్టర్స్ వనం రాం చందర్ రావు,కృష్ణ, ఎరుకల ఓదెలు,నాడెం సమ్మయ్య, నాడెం శంకర్,కనుకుల శ్రీనివాస్,పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబివిలో ఔట్ సోర్సింగ్ నియామకానికి దరఖాస్తు ఆహ్వానం

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండలం లోని కేజీబీవీ విద్యాలయంలో ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ వంట మనిషి పోస్టుకు ఆగస్టు 16 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా అర్హులైన మహిళలు శంకరపట్నం మండల ఎంఆర్సి లో దరఖాస్తు చేసుకోవాలని శంకరపట్నం మండలం చెందిన మహిళను మాత్రమే అర్హులని ఏంఈవో తెలిపారు, అసిస్టెంట్ వంట మనిషికి దరఖాస్తు చేసుకునే మహిళలు ఏడవ తరగతి చదివి ఉండాలని, మండలానికి చెందిన వారై ఉండాలని అర్హులైన వారికి నెలకు 9,750 రూపాయల వేతనం లభిస్తుంది అని పేర్కొన్నారు.